# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : బుధవారం, 10 జులై 2024

సంపుటి: 14, సంచిక: 96, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## కనకదుర్గమ్మకు మంత్రుల పూజలు



02

## సాంకేతిక మార్పులతో... మానవాళికి పెను సవాళ్లు

సైన్స్ గ్రాడ్యుయేషన్ డేలో రాష్ట్రపతి ముర్ము 02




## భారత్‌ను చూసి... ప్రపంచం నేర్చుకుంటుంది

2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి రష్యా పెట్టనుంది

పదేళ్లలో జరిగిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమే

ఆత్మవిశ్వాసంతో దేశం ముందుకు నడుస్తోంది


మాస్కోలో ఎన్నారైల సదస్సులో ప్రధాని మోదీ



మాస్కో జూలై 9(నిఘా న్యూస్): రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని అనినారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని మిగతా2లో..

## పతంజలి ఉత్పత్తుల నిలిపివేత

14 ఉత్పత్తులను నిలిపి వేసినట్లు సుప్రీంకు అఫిడవిట్




న్యూఢిల్లీ జూలై 9(నిఘా న్యూస్) 14 రకాల ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేశామని పతంజలి ఆయుర్వేద సంస్థ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తయారీ లైసెన్స్ రద్దు అయిన తరవాత ఈ నిర్ణయం తసీఉకున్నామని పేర్కొంది. ఈ క్రమంలో ఆ ఉత్పత్తులను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా ఉన్న తమ ఫ్రాంచైజీ స్టోర్లకు సూచించామని తెలిపింది. అలాగే వాటికి సంబంధించిన ప్రకటనలను ఉపసంహరించు కోవాలని మీడియా సంస్థలకు మిగతా2లో..



# అరే సన్నాసులూ... పేదోళ్ల పిల్లలను... బలి చేయకండి

### కెసిఆర్‌కు చేతకాదు, చిత్తశుద్ధి ఉంటే బావ బామ్మరిది ఆమరణ దీక్షకు దిగండి



- ఎమ్మెల్యేలూ నిజమైన కార్యకర్తలకే అవకాశాలు కల్పించాలి
- డీఎస్సీ వాయిదా వేయాలని అమాయకులను రెచ్చగొడుతున్నారు
- నిరుద్యోగులు నష్టపోకూడదు అన్నదే ప్రభుత్వ ఆలోచన
- పరీక్షలు వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్ల మాఫియా కోట్లకు ఎదుగుతుంది
- బీఆర్ఎస్‌కు పుట్టగతులు ఉండవనే కుట్రలు చేస్తున్నారు
- మా ఎమ్మెల్యేలను గుంజుకున్నప్పుడు నీతులు గుర్తుకు రాలేదా
- కెసిఆర్‌కు రాజకీయ మనుగడ లేకుండా పోయింది
- చేతనైతే అభివృద్ధికి సహకరించు లేదంటే ఫామ్ హౌస్‌లో పడుకో

### ఇకనైనా శవాలతో రాజకీయం చేయడం మానేయండి

### నన్ను ముఖ్యమంత్రిని చేసింది కార్యకర్తలే, వారి రుణం తీర్చుకుంటాను

**మహబూబ్ నగర్ జూలై 9 (నిఘా న్యూస్):** కేటీఆర్, హరీశ్ రావులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని అమాయక విద్యార్థులు, నిరుద్యోగులను వారు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే బావ-బామ్మర్దులు ఇద్దరూ ఆమరణ దీక్షకు కూర్చోవాలని ఛాలెంజ్ చేశారు. పరీక్షలు వాయిదా వేసేవరకు ఆర్ట్స్ కాలేజ్ ముందు ఆమరణ దీక్ష చేయాలని అన్నారు. పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టం లేదని నిరుద్యోగులు నష్ట పోకూడదనేదే ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. కేసీఆర్ కు, బీఆర్ఎస్‌కు పుట్టగతులు మిగతా2లో..

## సీతారామ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన తుమ్మల



**కొత్తగూడెం జూలై 9(నిఘా న్యూస్):** సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడవద్దని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో మంగళవారం మిగతా2లో..

## మహిళలను మోసం చేసిన కాంగ్రెస్

ఇందిరా పార్క్ వద్ద మహిళా మోర్చా ధర్నాలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్ జూలై 9(నిఘా న్యూస్):** ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తెలంగాణ మహిళలకు ఇంత అన్యాయం జరగలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత భాజపాదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని అనేక మిగతా2లో..



## 500, 200 నోట్లను రద్దు చేయండి

అక్రమ సొమ్ముతో వ్యవస్థలపై పెత్తనం

బ్యాంకర్ల సమావేశంలో చంద్రబాబు

**అమరావతి జూలై 9(నిఘా న్యూస్):** కొందరు గత ఐదేళ్లలో కొట్టేసిన సొమ్ముతో వ్యవస్థను కొనుగోలు చేయాలని చూస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సంచలన ఆరోపణలు చేశారు. వీరి అవినీతిని అరికట్టాలంటే రూ.500, రూ.200 నోట్లు రద్దు చేసి డిజిటల్ కరెన్సీ తీసుకురావాలని చంద్రబాబు కోరారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశం మిగతా2లో..




## అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు

వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్

రాష్ట్రంలో లక్షా 29 వేల కోట్ల విద్యుత్ బకాయిలు

విద్యుత్ రంగంపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల





**అమరావతి జూలై 9(నిఘా న్యూస్):** భావితరాల భవిష్యత్‌ను గత ప్రభుత్వం ఎలా దెబ్బతీసిందో చెప్పి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిగతా2లో..

## యుద్ధంతో ఉక్రెయిన్ పరిష్కారం సాధ్యం కాదు

పుతిన్‌కు సూచించిన ప్రధాని మోదీ


రష్యాలో ముగిసిన మోదీ పర్యటన 02



## హాస్టల్ చట్నీలో ఎలుక ప్రత్యక్షం

సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన దృశ్యం

**కరీంనగర్ జూలై9 (నిఘా న్యూస్):** హాస్టళ్లలో ఇటీవలి కాలంలో వెలుగులోకి వస్తున్న ఘటనలు చూస్తోంటే హాస్టల్ అన్న ఆలోచన వస్తేనే భయపడేలా పరిస్థితి తయారయ్యింది. హాస్టల్ ఫుడ్ లో పురుగులు రావటం అది తిని పిల్లలు ఆసుపత్రి పాలవుతున్న ఘటనలు వరుసగా జరగటమే ఇందుకు కారణం. తాజాగా సుల్తాన్పూర్ లోని జేఎన్టీయూ మిగతా2లో..



## పాలనపై పట్టు లేని రేవంత్... రాజకీయం చేస్తున్నారు

ప్రజలతో గ్యాప్ కారణంగానే బీఆర్ఎస్ ఓటమి చెందింది: మంత్రి కెటిఆర్ వ్యాఖ్య


న్యూఢిల్లీ జూలై 9(నిఘా న్యూస్): తెలంగాణ ప్రజలతో తమకు గ్యాప్ వచ్చిందని తమ వైఖరి మార్చుకోవాల్సి ఉందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కవిత బెయిల్ విషయంపై న్యాయ నిపుణులతో చర్చించేందుకు ఐదు రోజుల కిందట ఢిల్లీ వచ్చిన హరీష్ రావు, కేటీఆర్ విరీడియా సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత కొంత మంది మిగతా2లో..



## ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించండి

రహదారుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ జూలై 9(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని స్పష్టం చేశారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏ) ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో మంగళవారం సమావేశమయ్యారు. సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మిగతా2లో..

# అరే సన్నాసులూ... పేదోళ్ల పిల్లలను...బలి చేయకండి

(మొదటిపేజీ తరువాయి)

ఉండవనే ఇలా కుట్రలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

"కేసీఆర్, కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారు. మేం మీలా దొంగ దెబ్బ తీయడంలేదు. మీలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయలేదు. కేసీఆర్ ముందుంది ముసళ్ల పండగ మా ఎమ్మెల్యేలను నువ్వు గుంజుకున్నప్పుడు నీకు ప్రజాస్వామ్యం గుర్తు రాలేదా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటై ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూశారు. కాంగ్రెస్ పార్టీతో పెట్టుకుంటే నీకు పుట్టగతులు ఉండవని ఆనాడే చెప్పా. కేసీఆర్ ఇక నీకు రాజకీయ మనుగడ లేదు. చేతనైతే అభివృద్ధికి సహకరించు లేకపోతే ఫామ్ హౌస్ లోనే కూర్చో. నాలుగు రోజులుగా హరీష్, కేటీఆర్ ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారు. తనదాకా వస్తే గాని వాళ్లకు నొప్పి తెలియలేదు. గ్రూప్స్, డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని దొంగలు గూడుపుఠాణీ చేస్తున్నారు.



### దమ్ముంటే ఆమరణ దీక్ష చేయండి - రేవంత్

కోచింగ్ సెంటర్ల మాఫియా పరీక్షలు వాయిదా వేయించాలని చూస్తోంది. వాళ్ల ధనదాహం కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వాలని మా ప్రభుత్వం ధైర్యం చేస్తే, ఎప్పుడు పార్టీ బలహీనపడితే అప్పుడు కేసీఆర్ విద్యార్థులను ముందుకు తీసుకొస్తారు. విద్యార్థుల శవాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. హరీష్, కేటీఆర్ కు సవాల్ విసురుతున్నా, పరీక్షల వాయిదా కోసం మీరు ఆమరణ దీక్షకు కూర్చోండి. పరీక్షలు వాయిదా వేసేవరకు ఆర్ట్స్ కాలేజ్ ముందు ఆమరణ దీక్ష చేయండి. పేదోళ్ల పిల్లల్ని రెచ్చగొట్టుడు కాదు. మీ వాదన నిజమైతే వాళ్ల పక్షాన మీరు దీక్షకు దిగండి. మా ప్రభుత్వంలో నష్టం జరుగుతుందని నిజంగా మీరు అనుకుంటే.. బిల్లా రంగాలు ఆమరణ నిరాహార దీక్షకు దిగండి. పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టం లేదు. నిరుద్యోగులు నష్టపోకూడదనేదే ప్రభుత్వ ఆలోచన. కేసీఆర్ కు బీఆరెస్ కు పుట్టగతులు ఉండవనే కుట్రలు చేస్తున్నారు.

### నీటి ప్రాజెక్టులపై రివ్యూ

ఇవాళ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య సదుపాయాలపై సమీక్ష నిర్వహించాం. బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, ఆర్డీఎస్, పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించాం. నేను కార్యకర్తల్లో ఒక కార్యకర్తను. అందుకే ముఖ్య నాయకులను కలవాలని ఇక్కడికి వచ్చా. మిమ్మల్ని కలిస్తే నాకు వెయ్యేనుగుల బలం వస్తుంది. ఈ ప్రభుత్వం మీ సూచనలు, సలహాలను పాటిస్తుంది. నాయకుల ఎన్నికలు ముగిశాయి. మీ కోసం కష్టపడే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. ఇప్పటి వరకు మీరు నాయకుల కోసం కష్టపడ్డారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. ఆ ఎన్నికల్లో నాయకులు మీ కోసం కష్టపడి మిమ్మల్ని గెలిపిస్తారు. పార్టీకోసం కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని నాయకులకు ఆదేశించా. పీసీసీ అధ్యక్షుడిగా మూడేళ్ళు పూర్తి చేసుకున్నా. నాకు అండగా నిలబడ్డ ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# సాంకేతిక మార్పులతో... మానవాళికి పెను సవాళ్లు

### సైన్స్ గ్రాడ్యుయేషన్ డేలో రాష్ట్రపతి ముర్ము

**భువనేశ్వర్,జూలై 9(నిఘా న్యూస్):** నూతన సాంకేతిక పరిణామాలు సమాజ అభ్యున్నతికి దోహదం చేస్తున్నాయని, అదే సమయంలో మానవాళికి కొత్త సవాళ్లను కూడా విసురుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ 13వ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'శాస్త్రసాంకేతిక రంగాల్లో ప్రస్తుతం విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సైన్స్ వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో, అంతే స్థాయిలో దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. కొత్త సాంకేతికత వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. అదే సమయంలో మానవాళికి అది సరికొత్త సవాళ్లను విసురుతుంది. ఉదాహరణకు క్రిస్పార్%-%క్యాస్9 సాంకేతికత వల్ల మానవుల జన్యువులల్లో మార్పులు చేయడం చాలా సులభమైంది. ఎన్నో రకాల వ్యాధులను నయం చేసేందుకు సహకరించింది. అయితే, ఈ సాంకేతికత సామాజికంగా ఎన్నో రకాల సమస్యలు సృష్టించింది. అంతేకాకుండా ఇటీవల బాగా ప్రాచుర్యం పొందిన కృత్రిమ మేధ వల్ల డీప్ ఫేక్ సమస్య ఎదురైంది. సాంకేతికతను సక్రమ మార్గంలో ఉపయోగించక పోతే ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో ఊహించలేం అని ద్రౌపది ముర్ము అన్నారు. సైన్స్ హేతుబద్ధతకు సంప్రదాయ విలువలను జోడిస్తూ ఎన్ఐఎస్ఈఆర్ ముందుకు వెళ్తుండటం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. తమ వృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించడమే కాకుండా, సమాజసేవ చేయాలని విద్యార్థులకు ఆమె సూచించారు. 'జాతిపిత మహాత్మాగాంధీ ఏడు సామాజిక రుగ్మతలు ఉంటాయని విశ్వసించేవారు. అందులో 'దయలేని సైన్స్' కూడా ఒకటి. జాలి, దయ, మానవత్వం గురించి ఆలోచించకుండా సైన్స్‌ని ప్రచారం చేయడం మహాపాపం. ప్రతి ఒక్కరూ దీనిని గుర్తుంచుకోవాలి అని హితవు పలికారు. శాస్త్రపరిజ్ఞానంపై పరిశోధనలు చేసేందుకు చాలా ఓర్పు సహనం అవసరమని, ఫలితం రాబట్టేందుకు చాలా కాలం వేచి చూడాల్సి రావొచ్చని ముర్ము అన్నారు. అందువల్ల ఎప్పుడూ నిరుత్సాహ పడకుండా లక్ష్యం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# 500,200 నోట్లను రద్దు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

అయ్యాయి. దేశం నుంచి నల్లధనాన్ని ఏరివేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెద్ద నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. మోదీ ప్రభుత్వం 2016లో రూ. 500, 1000 నోట్లను ఉపసంహరించుకుంది. దాంతో ఏర్పడ్డ కరెన్సీ కొరతను తీర్చడానికి రూ.2000 నోట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ తర్వాత వాటినీ కూడా రద్దు చేసింది. కాగా.. నోట్ల రద్దు గురించి తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఎస్ఎల్‌బీసీ సమావేశంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.. ఈ సమావేశంలోనే 2024 - 25 సంవత్సరానికి గానూ రూ.5.4లక్షల కోట్లతో రుణ ప్రణాళికను ఎస్ఎల్‌బీసీ విడుదల చేసింది. అందులో రూ.3.75లక్షల కోట్లు ప్రాధాన్య రంగాలకు కేటాయించారు. రూ.1.65 లక్షల కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణ ప్రణాళికను రూపొందించారు. వ్యవసాయ రంగానికి రూ. 2.64లక్షల కోట్లు రుణాల ఇవ్వడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇది గతంలో కంటే 14 శాతం ఎక్కువని అధికారులు తెలిపారు. వ్యవసాయ రంగంలో మౌలిక వసతులకు రూ.32,600 కోట్ల రుణాలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే, డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, సాగులో యాంత్రీకరణ, మౌలిక వసతులకు రుణాల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు.

# ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించండి



(మొదటిపేజీ తరువాయి)

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్ట్స్ మెంబర్ అనిల్ చౌదరి, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్.హెచ్.ఏ.ఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూ సేకరణతో పాటు తలెత్తున్న పలు ఇబ్బందులను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆయా సమస్యల పరిష్కారానికి బుధవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రహదారులు నిర్మాణం జరిగే జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు భేటీలో పాల్గొంటారని, ఆయా సమస్యలపై చర్చించి అక్కడే సమస్యలను పరిష్కరించుకుందామని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని వారికి సూచించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ మాల పథకంలో ఆర్ఆర్ఆర్ ను చేపట్టాలని ప్రధానమంత్రి మోదీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తాయని సీఎం తెలిపారు. వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్ షిప్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణకు తీర ప్రాంతం లేనందున డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం బందర్ పోర్టును అనుసంధానించేలా హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ -కల్వకుర్తి జాతీయ రహదారి పనులు మొదలు పెట్టాలన్నారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ రహదారితో తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పైన ప్రతి వారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీంను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## పతంజలి ఉత్పత్తుల నిలిపివేత

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం ఇచ్చినట్లు వెల్లడిరచింది. తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థ సుప్రీంకోర్టు విచారణను ఎదుర్కొంటోంది. దానిలోభాగంగా తప్పుదోవ పట్టించేలా వాణిజ్య ప్రకటనలు ఇచ్చారని నిర్ధారణ అయిన నేపథ్యంలో పతంజలిపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సంస్థకు చెందిన 14 రకాల ఉత్పత్తులు, అనుబంధ విభాగం దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్సును రద్దు చేసింది. ఈ క్రమంలోనే ఆయుర్వేద సంస్థ నుంచి స్పందన వచ్చింది.

## సీతారామ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన తుమ్మల

(మొదటిపేజీ తరువాయి)

పర్యటించిన ఆయన గుంపెన గ్రామ శివారులో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు కాలువ వంతెన, కాలువ నిర్మాణ పనుల ను భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. పనులను వేగవంతంగా చేప ట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్టు సీఈ ఏ.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఈ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ అర్జున్, డీఈఈ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను మోసం చేసిన కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

హామీలు ఇచ్చిందని విమర్శించారు. మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న రేవంత్ ప్రభుత్వం.. వారికి రూ.20 వేల బాకీ ఉందని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఎప్పటి నుంచి ఇస్తారని ప్రశ్నించారు.

'కల్యాణలక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని ఇవ్వలేదు. మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చి.. బస్సులు తగ్గించారు. తెలంగాణ ఆడబిడ్డల తరఫున ప్రశ్నించే బాధ్యత మేం తీసుకున్నాం. హామీరీల అమలు కోసం సీఎంపై ఒత్తిడి తెస్తాం. కర్ణాటకలో కూడా హామీరీలు అమలు చేయట్లేదు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. రాహుల్ గాంధీ పర్యటనల కోసం పన్నులు ఉపయోగిస్తున్నారు. హామీరీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నా. పథకాల పేరుతో తెచ్చిన అప్పులు ఏం చేస్తున్నారు? మహిళలపై సీఎంకు గౌరవం ఉంటే బెల్ట్ షాపులు మూయించాలి. రాష్ట్రం ఏర్పాటై పదేళ్లయినా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేకపోతున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏంటని, తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రధాని మోదీ ఐదు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు.

## యుద్ధంతో ఉక్రెయిన్ పరిష్కారం సాధ్యం కాదు

**మాస్కో జూలై 9 (నిఘా న్యూస్):** రష్యాలో ప్రధాని మోదీ పర్యటన ముగిసింది. రష్యా నుంచి ఆస్ట్రేలియాకు మోదీ బయలుదేరారు. రష్యా అధ్యక్షుడితో మోదీ ఇంధనం, వాణిజ్యం, తయా రీ, ఎరువులు వంటి రంగాల్లో ద్వైపాక్షిక సహ కారాన్ని మరింత పెంపొందించుకునే మార్గాల పై చర్చించారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని కూడా ప్రస్తావించారు. ఉక్రెయిన్ వివాదానికి పరిష్కారం యుద్ధభూమిలో సాధ్యం కాదని పుతిన్ కు సూచించారు.

## హాస్టల్ చట్నీలో ఎలుక ప్రత్యక్షం

(మొదటిపేజీ తరువాయి)

ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్ హాస్టల్‌లో చట్నీ సాంబార్‌లో ఎలుకలు ప్రత్యక్షమవటం కలకలం రేపింది. చట్నీలో ఎలుక కనిపించటంతో స్టూడెంట్స్ అవాక్కయ్యారు.ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. వారం రోజుల క్రితమే ఫుడ్ కాంట్రాక్టర్ మార్చాలని ఆందోళనకు దిగారు. విద్యార్థులు.కాంట్రాక్టర్ ను మారుస్తామని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చినప్పటికీ తీరు మారకపోవడంతో స్టూడెంట్స్ ఆందోళన చెందుతున్నారు. కాగా, ఈ ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ స్పందించారు. సిబ్బంది నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని, చట్నీ పాత్రపై మూత పెట్టకపోవడంతో అందులో ఎలుక పడిరదని వివరణ ఇచ్చారు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని అన్నారు.

# కనకదుర్గమ్మకు మంత్రుల పూజలు





**విజయవాడ జూలై9(నిఘా న్యూస్):** ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం దర్శించుకున్నారు. వేదపండితులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించిన తర్వాత ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. సోమవారం మంగళగిరిలో నిర్వహించిన వైఎస్సార్ 75వ జయంతి సభలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు పాల్గొన్న విషయం తెలిసిందే. దర్శనానంతరం భట్టి మాట్లాడుతూ 'ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం, ప్రజాప్రభుత్వ పాలనలో సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నాను. ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నాను. ప్రపంచంలోని తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండే విధంగా దీవించాలని అమ్మవారిని కోరాను. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని ప్రార్థించాను' అని తెలిపారు.

# పాలనపై పట్టు లేని రేవంత్... రాజకీయం చేస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)



మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణతో పాటు ఏపీ రాజకీయాల గురించి కూడా తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పరాజయాలకు ప్రజలతో గ్యాప్ రావడమే కారణమని కేటీఆర్ అంగీకరించారు. ప్రజలది తప్పు అనడమంటే తాము తప్పు చేస్తున్నట్లుగా అంగీకరించడమేనన్నారు. హైదరాబాద్ లో అన్ని సీట్లు గెలిచామని గుర్తు చేశారు. అభివృద్ధిని తాము చెప్పుకోలేక పోయామన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చడం వల్ల ఓడిపోయామని చాలా మంది అంటున్నారని కానీ దానికి ఆధారం లేదని కేటీఆర్ అన్నారు. మాకు అహంకారం ఉందని కృత్రిమంగా సృష్టించారని కేటీఆర్ ఆరోపించారు. ఆత్మవిశ్వాసం, అహంకారానికి తేడా తెలియదని.. అభివృద్ధిలో మాతో పోటీ పడలేని వారే అహంకారం అని ప్రచారం చేశారని అన్నారు.

ఏపీ రాజకీయాల పైనా కేటీఆర్ స్పందించారు. ఎన్నికలకు ముందు జగన్ గెలుస్తారని తమకు సమాచారం ఉందని పదే పదే కేటీఆర్, కేసీఆర్ చెప్పేవారు. ఈ అంశంపై విరీడియా ప్రతినిధులతో భిన్నంగా స్పందించారు. పేదలకు పెద్ద ఎత్తున పథకాలు ఇచ్చినా జగన్ ఓడిపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. అయినా 40 శాతం ఓట్లు సాధించడం మాములు విషయం కాదని, పవన్ విడిగా పోటీ చేసి ఉంటే ఫలితాలు మరో విధంగా ఉండేవన్నారు. ప్రతిరోజూ జనంలోకి వెళ్ళే ధర్మవరం కేతిరెడ్డి ఓడిపోవడం కూడా ఆశ్చర్యం కలిగించిందన్నారు. జగన్ ను ఓడిరచేందుకు షర్మిల ను ఒక వస్తువులా ఉపయోగించారని .. అంతకు మించి షర్మిలకు బలం ఏవిరీ లేదన్నారు. హరీష్ రావు కూడా విరీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఫిరాయింపుల వల్ల మాకు లాభం జరగలేదని మా పార్టీలో చేరిన వాళ్ళల్లో పది మంది ఓడిపోయారని గుర్తు చేసుకున్నారు. సుప్రీం తీర్పు ప్రకారం మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారుప్రజలు ప్రస్తుతం ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి వ్యత్యాసం చూస్తున్నారని రేవంత్ రెడ్డికి పాలన పై పట్టు రాలేదు.పాలన వదిలేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు.

# అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు

(మొదటిపేజీ తరువాయి)

విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలవాలని పిలుపునిచ్చాం. ప్రజలు గెలిచి మమ్మల్ని గొప్ప స్థానంలో నిలబెట్టారు. అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. శ్వేతపత్రాల ద్వారా ప్రజలందరికీ వాస్తవాలు చెబుతున్నాం. సమర్థమైన పాలన వల్లే పేదలకు మెరుగైన ప్రయోజనాలు అందుతాయి. బాధ్యత లేని పరిపాలన వల్ల అనేక కష్టాలు ఎదురవుతాయి. గత ప్రభుత్వం ఎంత నష్టం చేసిందో ప్రజలకు చెబుతున్నాం. విద్యుత్‌తో ప్రతి ఒక్కరి జీవితం ముడిపడి ఉంది. ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు. అసమర్థులు పాలన చేస్తే ఏమవుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలి. విద్యుత్ సంస్కరణల వల్ల నా అధికారం పోయినా దేశం బాగుపడిరది. నేను తెచ్చిన సంస్కరణలు వైఎస్ హయాంలో కనిపించాయి.






మా హయాంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశాం. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా చర్యలు తీసుకున్నాం. 2014 - 19లో సౌరశక్తి, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచాం. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఎదిగింది. 2018 - 19 నాటికి 14,929 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరేలా కృషి చేశాం. మా హయాంలో ట్రాన్స్‌కో, జెన్‌కోకు అవార్డులు వచ్చాయి. గత ఐదేళ్లలో ప్రజలపై రూ.32,166 కోట్ల ఛార్జీల భారం మోపారు. విద్యుత్ రంగంలో రూ.49,596 కోట్లు అప్పులు చేశారు. అని చంద్రబాబు వివరించారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో వేర్వేరు అంశాలపై కూటమి ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నది. తాజాగా విద్యుత్ అంశంపై శ్వేతపత్రం విడుదల చేసింది. విద్యుత్ సంస్థలకు లక్షా 29 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడిరచారు. అహంకారం ఉన్న వ్యక్తి అధికారంలో ఉంటే ఏమవుతుందనేది ఈ లెక్కలను చూస్తే అర్థమవుతోందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా ప్రజలు ఆలోచించాలని అన్నారు. 2004లో తన పవర్ పోయింది కానీ పవర్ సెక్టార్‌లో తీసుకువచ్చిన సంస్కరణలు శాశ్వతంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సంస్కరణల కారణంగా విద్యుత్ రంగం రాష్ట్రంలో, దేశంలో నిలబడిరదని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖల్లో తవ్వితే ఎంత లోతు ఉందో అర్థం కావడం లేదని ఈ సందర్భంగా చంద్రబాబు పేర్కొన్నారు.

# భారత్‌ను చూసి... ప్రపంచం నేర్చుకుంటుంది

(మొదటిపేజీ తరువాయి)

140 కోట్ల మంది భారతీయుల ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి జస్ట్ ట్రైలర్ మాత్రమే అన్నారు దేశం మారుతోందని ప్రపంచమంతా గర్విస్తోందన్నారు.విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి గర్విస్తున్నారని చెప్పారు. మహిళలను లక్షాధికారులను చేస్తున్నామన్నారు. భారత్‌లో పేదల కోసం 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. భారత్ జీ20 సదస్సును సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. కోవిడ్ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని చెప్పారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సురెన్స్ స్కీంను అమలు చేస్తున్నామని తెలిపారు. 2024కు ముందు దేశం నిరాశతో ఉండేది ఇపుడు ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.

డిజిటల్ పేమెంట్స్ తో కొత్త రికార్డులు సృష్టిస్తున్నామని చెప్పారు మోదీ. ప్రపంచంలోనే ఎత్తైన ప్రదేశంలో రైల్వే బ్రిడ్జి నిర్మించామని.. పదేళ్లలో 40 వేల కి.విరీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశామని, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో140 కోట్ల మంది భారతీయుల పాత్ర ఉందన్నారు. టీ20 వరల్డ్ కప్ గెలిచి దేశం సంబురాలు చేసుకుంది.. చివరి వరకు టీమిండియా పోరాడిరది. ఓటమి ఒప్పుకోని వారినే విజయం వరిస్తుందన్నారు. భారత్ రష్యా మధ్య సంబంధాలు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయన్నారు. 10 సంవత్సరాలలో సెవిరీకండక్టర్ల నుంచి ఎలక్ట్రానిక్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాల వరకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల వరకు మరింత వేగంగా అభివృద్ధి చెందబోతున్నామని చెప్పారు. సవాళ్లను స్వీకరంచడంలో భారత్ ముందంజలో ఉంటుందన్నారు. ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైంది అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మవిశ్వాసం దేశానికి అతిపెద్ద ఆయుధమని అన్నారు. ఉక్రెయిన్%-%రష్యా యుద్ధం వేళ భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్%-%రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు మైనస్‌ల్లోకి పడిపోయినా, మన బంధం మాత్రం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను అని తెలిపారు. ఇకపోతే మోదీ, పుతిన్ 22వ భారత్%-%రష్యా వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చలు జరపనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు





ఆయనకు వెల్‌కం చెప్పారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది.

# అందుబాటులో 60 లక్షల మొక్కలు

### వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఉప్పల్ ఎమ్మెల్యే



**సైనిక్ పురి, జూలై 9 (నిఘా న్యూస్):** కాప్రా డివిజన్ పరిధిలోని సైనిక్ పురి కాలనీ పార్కు లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ 60 లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని ప్రకృతిని కాపాడుటకు బాధ్యతతో మొక్కలు నాటే చేపట్టిందని, వాటిని కాపాడే బాధ్యత అక్కడ నివసించే స్థానికులదని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ముప్పై సర్కిల్లో, 56 ప్రాంతాల్లో ఏడు వేల మొక్కలు నాటే కార్యక్రమంలో ఆక్సిజన్ ఇచ్చే మొక్కలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి, మైనార్టీ నాయకులు బద్రుద్దీన్, కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నెల్లుట్ల కు జ్యోతిష్య రత్న పురస్కారం




**కూకట్ పల్లి, జూలై 9 (నిఘా న్యూస్):** కె పీ హెచ్ బీ కాలనీ కి చెందిన ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి నెల్లుట్ల వేణు గోపాలరావు కి జ్యోతిష్య రత్న అవార్డు ప్రదానం జరిగింది. హబ్సిగూడలో జరిగిన వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భగా పలువురు వక్తలు జ్యోతిష్య విభాగంలో నెల్లుట్ల సేవలను కొనియాడారు. విశ్వ జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు పుచ్చా శ్రీనివాస రావు, పాలపర్తి శ్రీకాంత శర్మ, ఎల్ ఎస్ సిద్ధాంతి, పెండ్యాల సూర్యం శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఉప్పల్, జూలై 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ మునిసిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 141 కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత దేవేందర్ రెడ్డి ప్రభుదాస్, శాంతి, రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభం వేశారు కనెక్షన్ మరిచారు



**రామడుగు, జూలై 9 (నిఘా న్యూస్):** అదేదో సినిమాలో తాళం వేసితిని గొళ్ళెం మరిచితిని అన్న చందంగా తయారయింది. విద్యుత్ శాఖ అధికారుల వ్యవహారం. వివరాల్లోకి వెళితే రామడుగు మండలం గోపాల రావుపేట గ్రామంలోని వారసంత వద్ద గతంలో ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా వంగి గాలి దుమారాల వల్ల స్తంభం విరిగిపడే అవకాశం ఉండడంతో గుర్తించిన విద్యుత్ అధికారులు దాని పక్కనే ఎత్తైన మరో స్థంభాన్ని ఏర్పాటు చేశారు. కానీ దానికి కనెక్షన్ ఇవ్వడం మరిచారు. విద్యుత్ అధికారుల అలసత్వం కారణంగా కాలనీవాసులు ఆ పాత స్తంభం ఎప్పుడు విరిగి పడుతుందోనని బెంబేలెత్తుతున్నారు. ఇకనైనా నూతన విద్యుత్ స్తంభానికి కనెక్షన్ ఇచ్చి పాత స్తంభాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ట్రాక్టర్ యజమానులకు హెచ్చరిక

### ఇల్లందు సీఐ సత్యనారాయణ



**ఇల్లందు, జూలై 9 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలంలో ట్రాక్టర్ యజమానులు ఎవరైనా ఫుల్ వీల్స్ ట్రాక్టర్ తో తారు రోడ్డుపై వాహనాలు నడిపితే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని సిఐ బత్తుల సత్యనారాయణ హెచ్చరించారు. వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్న తరుణంలో దమ్ములు చేయడానికి ఉపయోగించే ట్రాక్టర్ దమ్ము చక్రాలతో రోడ్డుపై ప్రయాణిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రజల ఆస్తికి నష్టం కలిగిస్తే డ్రైవర్ యజమానిపై చర్యలు తీసుకోవడమే కాకుండా ట్రాక్టర్ ను సీజ్ చేస్తామన్నారు.

# ఉచిత ఇసుకతో.. వేగ వంతంగా అభివృద్ధి పనులు

- భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు
- సామాన్యుల ఇంటికల నెరవేరింది
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్




**శ్రీకాకుళం, జూలై 9 (నిఘా న్యూస్):** ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా తెచ్చిన ఇసుక పాలసీ విధానంతో రాష్ట్రంలో ప్రగతి బాట పట్టనుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నూతన ఇసుక పాలసీ విధానానికి స్వాగతం పలుకుతూ ముందుగా శ్రీకాకుళం ఏడు రోడ్ల కూడలిలో దివంగత మహానేత ఎన్ టి రామారావు, దివంగత మాజీ కేంద్రమంత్రి ఎర్రం నాయుడు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలతో ఇసుక కొరత నెలకొని నిర్మాణ రంగం కుదేలైందన్నారు. భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక రోడ్డున పడ్డారని, పనుల్లేక వేలాది మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం రావడంతో నిబంధనలు మార్చి ప్రజలందరికీ ఇసుక లభించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. దీంతో అందరికీ ఉపాధి కలగనుందని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డ నెల రోజుల్లోనే ఉచిత ఇసుక పాలసీ విధానం అమలులోకి తెచ్చి కార్మికులకు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. గతంలో జగనన్న కాలనీ పేరిట లక్షలాది మెట్రిక్ టన్నుల ఇసుక దోపిడీకి వైసిపి ప్రభుత్వం పాల్పడిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్ నిబంధనలకు తూట్లు పొడిచిందని అన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుకను పేదలకు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ణయించిన ధరలను నిల్వల కేంద్రాల వద్ద ప్రదర్శించనున్నారని తెలిపారు. ఒక వినియోగదారుడికి రోజుకు గరిష్ఠంగా 20 మెట్రిక్ టన్నుల వరకు అనుమతి ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో ఉన్న వాగులు, వంకల్లో లభ్యమయ్యే ఇసుకను స్థానిక అవసరాలకు వినియోగించుకోవచ్చన్నారు. అనంతరం ఏడు రోడ్ల జంక్షన్ నుంచి పాత బస్టాండ్ జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా డప్పుల సందలతో టిడిపి నాయకులంతా ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన రూరల్, గార మండల నాయకులు, కార్యకర్తలు, శ్రీకాకుళం నగర డివిజన్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ లో జోనల్ కమిషనర్ పర్యటన



**చిలుకా నగర్, జూలై 9 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లో జి హెచ్ ఎం సి ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత, డివిజన్ లోని అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్నాయని తెలుపుతూ వారి పరిష్కార కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగింది. ముఖ్యంగా పిస్తా హౌస్ చౌరస్తాలో నిరుఉపయోగంగా ఉన్న పార్కు గోడను కుదించి రోడ్డు వెడల్పు చేయాల్సిందిగా తద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా కాలనీలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని కోరడం జరిగింది. అదేవిధంగా విశతత్ ఎంక్లేవ్ కల్వర్టు పనులను వెంటనే మొదలు పెట్టించి కూలిపోయే దశలో ఉన్న కల్వర్టును యుద్ధ పాతిపదికన పూర్తి చేయాలని కోరడం జరిగింది. చిల్కానగర్ బొడ్రాయి ప్రాంతంలో ఉన్న పురాతనమైన బావిలో చెత్తా చెదారం, నాచుతో నిండిపోయి దుర్గంధం తో పాటు దోమలు వ్యాప్తిచి పిల్లలకు ప్రమాదకరంగా మారిందని దాని చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసి దాన్ని వెంటనే శుద్ధి చేయాల్సిందిగా కోరారు. ముఖ్యంగా బోడుప్పల్ నుంచి వచ్చే సీవరేజ్ పైప్ లైన్ చిల్కానగర్ మెయిన్ రోడ్ లో పోచమ్మ టెంపుల్ వద్ద తరచూ పొంగుతుందని నూతన సీవరేజ్ పైప్ లైన్ మంజూరు చేసి పెద్ద పైప్ లైన్ కావేరి నగర్ కల్వర్టు వరకు వేయాల్సిందిగా జోనల్ కమిషనర్ ను కార్పొరేటర్ కోరారు. చిల్కానగర్ హిందూ స్మశాన వాటిక ప్రాంతంలో ఉన్న మైదానంలో చెత్తా చెదారం వేస్తున్నారని మొత్తం మైదానాన్ని శుభ్రపరచాల్సిందిగా కోరుతూ బిల్డర్స్ ని కూడా తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. చిల్కానగర్ లోని ఆదర్శనగర్ హిందూ స్మశాన వాటిక మూడు కోట్ల పనులకు టెండర్ పూర్తి అయిన సందర్భంగా వెంటనే శంకుస్థాపన చేసిన వెంటనే పనులు పూర్తయ్యే విధంగా అధికారులకు ఆదేశించాల్సిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఈ.ఈ.నాగేందర్ నాయక్, డిఈ చందన, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండలరెడ్డి ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ ఫోటో బాలు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్ లో కాంగ్రెస్ నేతల పర్యటన



**హబ్సిగూడ, జూలై 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో మంగళవారం హబ్సిగూడ డివిజన్ లోని వాసవి నగర్, రాంరెడ్డి నగర్ కాలనీల్లో కాంగ్రెస్ నేతలు అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఆయా కాలనీలలో డ్రైనేజీ, మురికి నీరు పారిశుద్ధ్య సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ వాసవి నగర్, రాంరెడ్డి నగర్ లలో నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్వయంగా వారికి చూపించినట్లు వెల్లడించారు. ఆయా కాలనీల ప్రజలు డ్రైనేజీ సమస్యతో అనునిత్యం ఇబ్బందులు పడుతున్నారని డ్రైనేజీ సమస్య తలెత్తుతున్న ప్రాంతాల్లో అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. మురికి నీరు రోడ్లపై రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంది ఆగిరెడ్డి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కిషోర్, హబ్సిగూడ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య, భాను, సురేష్, చోట, భాస్కర్,కాలనీ వాసులు గణేష్, వెంకటేష్, మహేష్, సంపత్, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ రజినీకాంత్, ఏ ఈ పల్లె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో కుల వివక్షపై సీఎం స్పందించాలి

### ఎస్ ఐ కుటుంబానికి న్యాయం చేయాలి తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్




**వైరా, జూలై 9 (నిఘా న్యూస్):** చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోతు బాలాజీ, భూక్యా వీరభద్రం లు డిమాండ్ చేశారు. అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కిందట నే తను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా సిపి కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసి కుల వివక్ష వేధింపులను వివరించినా ఫలితం లేకుండా ప్రాణం పొయిందని వారు తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించక పోవడం వల్లే దళిత ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. సీఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుళ్లు కొందరు వేధించిన తీరు వల్లే మనస్తాపానికి లోనై ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. పోలీసు శాఖలో జరుగుతున్న కుల వివక్ష వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసుల శాఖలో ఈ వివక్ష కొనసాగితే గ్రామ సీమల్లో సాధారణ దళితులు, గిరిజనుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళితులు, గిరిజనుల ప్రజలు, ఉద్యోగులపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో పోలీసులు ప్రభుత్వ లోపాలు ఉన్నాయని ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సై కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో దళిత, గిరిజన ఉద్యోగులు ,ప్రజలపై ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.



హైదరాబాద్ లో మత్య శాఖ కమీషనర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య ఛైర్మెన్ గా భాద్యతలు చేపట్టిన మెట్టు సాయి కుమార్ గంగపుత్రను, తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

*–హైదరాబాద్, జూలై 9 (నిఘా న్యూస్):*

## కలెక్టర్ గారూ... కారేపల్లిలో పర్యటించండి

### మాజీ వార్డు సభ్యులు ఎస్.కె గౌసుద్దీన్



**కారేపల్లి, జూలై 9 (నిఘా న్యూస్):** కారేపల్లిలో సమస్యలు తిష్ఠ వేస్తున్నాయి పట్టించుకోండి అంటూ మాజీ వార్డు సభ్యుడు ఎస్.కె గౌసుద్దీన్ ఖమ్మంలో సోమవారం కలెక్టర్ ముజామిన్ ఖాన్ ను కలిశారు. సీసీ రోడ్లు లేక, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వివరించారు. వర్షాకాలం ప్రారంభం అవడంతో రహదారుల వెంట నడవలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మండల కేంద్రంను పట్టించుకోవాలని, కారేపల్లి పర్యటనకు రావాలని కోరారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ముందే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. గౌసుద్దీన్ మాటలు విన్న కలెక్టర్ వెంటనే ఆయా శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడారు. గౌసుద్దీన్ తెలిపిన సమస్యలపై శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

### యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి సతీష్ యాదవ్



**అడ్డగూడూరు, జూలై 9 (నిఘా న్యూస్):** ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పదవీ ఇవ్వాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి మంటిపల్లి సతీష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కురుమల నుండి ఒకరికి కూడా మంత్రి పదవి ఇవ్వక పోవడం బాధాకరమని తక్షణమే ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇచ్చి గొల్ల కురుమల ఆత్మగౌరవాన్ని కాపాడాలని తెలిపారు. రాష్ట్రంలోనే పెద్ద కులమైన గొల్ల కురుమలకు తగినంత ప్రాధాన్యత ఇవ్వాలని పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురికి మంత్రి వర్గంలో అవకాశం ఇచ్చారని వివరించారు. 50 లక్షల పైచిలుకు జనాభా వున్న గొల్ల కురుమలకు ప్రభుత్వంలో మంత్రి పదవులు ఇవ్వటమనేది న్యాయబద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ఖచ్చితంగా మంత్రి పదవి ఇస్తారని ఆశిస్తున్నామని విశ్వాసం వ్యక్తం చేశారు.

## తెలంగాణ కళావేదిక జిల్లా ఉపాధ్యక్షులుగా మహేష్



**అడ్డగూడూర్, జూలై 9 (నిఘా న్యూస్):** తెలంగాణ కళావేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా అడ్డగూడూర్ మండలం మానాయికుంట గ్రామానికి చెందిన కొమ్మబోయిన మహేష్ యాదవ్‌ని రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్,జిల్లా అధ్యక్షులు చింత గణేష్ నియమించారు. ఈ సంధ్భంగా కొమ్మబోయిన మహేష్ మాట్లాడుతూ కళాకారుల అభ్యున్నతి కోసం వారి సంక్షేమం కోసం తమ వంతు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్ కుమార్ కి జిల్లా అధ్యక్షుడు చింత గణేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టండి



**ఇల్లందు, జూలై 9 (నిఘా న్యూస్):** ఇల్లందు మండల కేంద్రంలో కరంట్ ఆఫీస్ నుండి ఖమ్మం వెళ్లే మార్గం మధ్యలో రోడ్డు కుంగి కనపడకుండా ఉండటంతో వాహనాలు రాకపోకలు సాగించేవారు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారంటూ స్థానికులు వాపోతున్నారు. నిత్యం వందలాది మంది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి ప్రయాణికులకు భద్రత కల్పించాలని వాహనదారులు అధికారులను కోరుతున్నారు.

## పాకాలలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

### పెన్షన్ పెంచినందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు



**చంద్రగిరి, జూలై 9 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంగళవారం దివ్యాంగుల సంగం అధ్యక్షుడు జ్యోతిశ్వర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పింఛన్ మూడువేల రూపాయలు నుండి ఆరువేల రూపాయలకు పెంచిన సందర్భంగా పాలాభిషేకం చేసి,నందమూరి తారక రామారావు విగ్రహనికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు.అనంతరం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం కమిటీ సభ్యులు పాకాల మోహన్ బాబు,యస్.జ్యోతిఈశ్వర్ బాబు,యన్.నరసింహ రెడ్డి, లలిత మునేంద్ర బాబు షోకత్ వెంకటేష్ లు పాల్గొనడం పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా అక్రమ తవ్వకాలు

### అక్రమ కనెక్షన్లను ఇంకుడు గుంతలుగా బుకాయింపు



**సికింద్రాబాద్, జూలై 9 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ నియోజకవర్గం లోని సీతాఫల్ మండి డివిజన్లో ఓ నిర్మాణదారుడు పట్టపగలే విచ్చలవిడిగా రోడ్లు తవ్వి అక్రమ కనెక్షన్లు తీసుకుంటున్నారు. ఇష్టానుసారంగా రోడ్లు తవ్వుతున్న అటు జలమండలి అధికారులు కానీ, ఇటు జిహెచ్ఎంసి అధికారులు గానీ చూసి చూడనట్లుగా ఎందుకు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధన ప్రకారం రోడ్లు తవ్వితే జిహెచ్ఎంసి, అటు జలమండలి శాఖ అనుమతి తీసుకుని రోడ్లు ఇవ్వాల్సి ఉంది. కానీ ఇలా ఇష్టానుసారంగా ఎవరికి వాళ్ళు తవ్వుకుంటూ పోతే ప్రభుత్వ ఖజానాకు గండి పడే అవకాశం ఉందని తెలిసిన అధికారులు ఎందుకు పట్టించుకోక పోవడం లేదని స్థానికులు ప్రశ్నించారు. వానాకాలం సమయంలో రోడ్లు తవ్వకూడదు అనే నిబంధనలు కోర్టు ఆదేశాలను అధికారులు బేఖాతరు చేస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత అధికారులు మేలుకొని ఈ అక్రమ కనెక్షన్లను ఆపవలసిందిగా స్థానికులు కోరారు.

## పాఠశాల డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

### ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి



**ఉప్పల్, జూలై 9 (నిఘా న్యూస్):** స్కూల్ విద్యార్థులను తీసుకెళ్లే డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా అతివేగంగా నడపకూడదని, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ విద్యార్థులను సురక్షితంగా ఇంటికి చేర్చాలని ఉప్పల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ లక్ష్మీ మాధవి సూచించారు. మంగళవారం కేంద్రీయ విద్యాలయం-1 వద్ద విద్యార్థులను తీసుకెళ్లే సెవెన్ సీటర్, మారుతి ఓమ్ని, వ్యాన్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలని ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని డ్రైవర్లకు వివరించారు. పాఠశాలల యాజమాన్యాలు కూడా ఆటోలు, వ్యాన్ల భద్రతపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటోల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ప్రమోద్ కుమార్,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో చెడు అలవాట్లు దూరం

### ముస్తాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి



**ముస్తాబాద్, జూలై 9 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో దోస్తీ మీట్ జిల్లాస్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎస్సై శేఖర్ రెడ్డి వాలీబాల్ కిట్లు అందించారు. మండలంలోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడల పట్ల ఉత్సాహం కలిగి నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఎస్సై కే.శేఖర్ పేర్కొన్నారు. క్రీడలతో సోదర భావం శారీరక,మానసిక స్థితి మెరుగు పడుతుందని తెలిపారు. ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాలకు వాలీబాల్, నెట్ బాల్ అందజేస్తూ క్రీడలను ప్రోత్సహించారు. జిల్లా స్థాయిలో 12 తారీకున జరగబోయే ఫైనల్ మ్యాచ్ క్రీడల్లో పాల్గొని ముస్తాబాద్ కు మొదటి బహుమతితో పాటు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జలరాజు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,నాయకులు రాజిరెడ్డి, బాల్రెడ్డి,కోల కృష్ణ, భాను, నరేష్, కానిస్టేబుల్ రాజశేఖర్, కుమార్ మండల యువత క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ దృష్టికి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు




**శ్రీకాకుళం/మంగళగిరి, జూన్ 9 (నిఘా న్యూస్):** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టి పెండింగ్ క్లెయిమ్స్ నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ఏ.పి.భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. మంగళవారం జనసేన రాష్ట్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అందుబాటులో లేనందున, జనవాణి ప్రతినిధులకు వినతి పత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు,సంక్షేమ పథకాలు అమలు,జీ. ఓ.17 ద్వారా నిధులు వేరే ప్రభుత్వ అవసరాలకు మళ్లింపు,నవరత్నాల పేరుతో సంక్షేమ బోర్డు పథకాలు జగన్మోహన్ రెడ్డి నిలిపివేసి కార్మికుల పొట్టలు కొట్టిన తీరు విపులంగా నాయకులు వివరించారు.సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, పెండింగ్ లో 46 వేల క్లెయిమ్స్ నిధులను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.దారిమళ్లించిన నిధులను రికవరీ చేసి బోర్డు అకౌంట్ లో జమ చేయాలని,సంక్షేమ బోర్డు సక్రమంగా పనిచేయుటకు రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని,ఆయా కమిటీల్లో కేంద్రస్థాయి కార్మిక సంఘాల సభ్యులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ,డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.వెంకట సుబ్బయ్య, రాష్ట్ర అధ్యక్షులు పి.సత్య న్నారాయణ, ఎన్.టీ.ఆర్.జిల్లా ఉపాధ్యక్షులు సూరంశెట్టి రామారావు, మెనుగు రామారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు, రాష్ట్ర నాయకులు సోన రాజు, శ్రీరాములు, ఉప్పాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధప్ప వరకవి జయంతి వేడుకలు



### ముస్తాబాద్ శాలివాహన (కుమ్మరి)సంఘం

**ముస్తాబాద్, జూలై 9 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కుమ్మరి శాలివాహన మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి సమాజ కవి సిద్ధప్ప వరకవి 121 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీరు 1903వ సంవత్సరం ప్రస్తుతం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డిపల్లె గ్రామంలో జన్మించారు.వీరిది చాలా పేదరిక కుటుంబం అలాగే సిద్ధప్ప వరకవి కుమ్మరుల అభివృద్ధి కోసం సుదీర్ఘంగా పోరాటం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో మా కుమ్మరి శాలివాహన కులాన్ని గుర్తించి గ్రేటర్ హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సిద్ధప్ప వరకవి విగ్రహాన్ని పెట్టి అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిలివేరి స్వామి ఉపాధ్యక్షుడు ఎదునూరి రాములు క్యాషియర్ వెంకటేష్ ప్రధాన సలహా దారులు మల్లయ్య,ఎల్లయ్య, వెంకట్ రామచంద్రం పట్టణ అధ్యక్షుడు అంజయ్య ఉపాధ్యక్షుడు శంకర్ శాలివాహన యువజన సంఘం అధ్యక్షుడు భానుచందర్ ఉపాధ్యక్షుడు గోపి,మహేష్ శంకరయ్య రాములు, మల్లయ్య స్వామి, లక్ష్మిపతి, అశోక్, అఖిల్ ప్రశాంత్ మండలంలోని అన్ని గ్రామాల కుల సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్య క్లినిక్ కు స్పందన

### డాక్టర్ సయ్యద్ గౌసియా మహానూర్ ఫాతిమా



**చార్మినార్, జూలై 9 (నిఘా న్యూస్):** బార్కస్ క్లస్టర్ పరిధిలోని, బండ్లగుడ పరిధిలోని జి.ఎం.ఛావ్ ని బస్తీ దవాఖానలో డాక్టర్ సైయదా గౌసియా మహానూర్ ఫాతిమా ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం మహిళలకు మహిళ ఆరోగ్య క్లినిక్ నిర్వహించి, వైద్య పరీక్షలు నిర్వహించి, అంకిత భావంతో వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో మహిళా ఆరోగ్య క్లినిక్ కు మంచి స్పందన వచ్చిందని, పలువురు మహిళలు తెలుపుతున్నారు. మంగళవారం నిర్వహించిన మహిళా ఆరోగ్య క్లినిక్ ను పురస్కరించుకుని డాక్టర్ సయ్యదా గౌసియా మహానూర్ ఫాతిమా మాట్లాడుతూ 71 మంది మహిళలు మహిళా ఆరోగ్య క్లినిక్ ను సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన మహిళలకు అవసరమగు మాత్రలు ఔషధాలు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. చాతి నొప్పితో వచ్చిన ఒకరికి నాణ్యమైన వైద్య సేవలలో భాగంగా ఎక్సరే, ఈసీజీ పరీక్షలు చేయించాలని ఉన్నత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. సంతానలేమితో ఆసుపత్రికి వచ్చిన మహిళలకు మెరుగైన వైద్యం నిమిత్తం జంగమ్మేట్ పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రానికి పంపించడం జరిగిందని పేర్కొన్నారు. వానాకాలం కొనసాగుతుంది కావున మహిళలు, ప్రజలందరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఉందని సూచించారు. కాచి చల్లార్చిన నీరు త్రాగడం, ఎప్పటికప్పుడు వేడివేడిగా వండిన ఆహార పదార్థాలను భుజించడం అలవాటుగా చేసుకోవాలని వెల్లడించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరి చేరవని తెలిపారు. ఇంటి పరిసరాలు చుట్టూ దోమలు, ఈగలు వాలకుండా చూసుకోవడం ఉత్తమమని సూచించారు. ఆరోగ్య నియమావళి పాటిస్తే, ఆరోగ్యం పదిలంగా ఉంటుందని భరోసా కల్పించారు.

# ఆలయ చైర్మన్ పై అసంతృప్తి

- చైర్మన్ పేరుతో అవినీతి నేతల రాజకీయం
- వివాదాస్పదంగా మారిన ఆలయ చైర్మన్ నియామకం



**సికింద్రాబాద్, జూలై 9 (నిఘా న్యూస్):** చిలుకలగూడా కట్టమైసమ్మ నల్ల పోచమ్మ ఆలయం కు నూతనంగా నియమించిన చైర్మన్ పై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ ఆలయానికి భక్తులు నగరం నలుమూలల నుండి తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటూ ఉంటారు. ఇంత విశిష్టత కలిగిన ఈ ఆలయానికి, ఏకపక్షంగా ఎవరిని సంప్రదించకుండా ఆలయ చైర్మన్ ని నియమించడం అందులో మూడుసార్లు ఒకే వ్యక్తిని నియమించడం రోజురోజుకి వివాదాస్పదంగా మారుతుంది. ఎంతోకాలంగా ఆలయానికి సేవలు అందిస్తున్న భక్తులను కాదని తమకు అనుకూలంగా ఉండే వ్యక్తిని ఓ రబ్బర్ స్టాంపుగా, ఓ పావుల ఓ అమాయకుడిని నియమించి కొందరు వ్యక్తులు తెర వెనుక రాజకీయాలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా భక్తుల మనోభావాలకు అనుగుణంగా రాజకీయాలకు అతీతంగా ఆలయానికి సేవలు చేసే వ్యక్తిని నియమించాలని భక్తులు అభిప్రాయ పడుతున్నారు.

# చట్టాలపై అవగాహనా సదస్సు




**నారాయణపేట, జూలై 9 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో నారాయపేట జిల్లా కేంద్రంలోని బిజ్వార్, పాతపల్లి,ఆవుసులోనిపల్లి గ్రామాలలో గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం ఇతర స్త్రీలకు సంబంధించిన చట్టాలు, పథకాలుపై అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్, అడ్వకేట్ కాలేశ్వర్ ఆవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు చట్టాలు హక్కుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహంలో ఇరు పక్షాలు కలిసి జీవించి, వివాహేతర సంబంధం, వివాహం లేదా వివాహం లేదా దత్తత స్వభావంతో సంబంధం ఉన్న దుర్వినియోగదారుడితో సంబంధం కలిగి ఉన్న లేదా సంబంధం కలిగి ఉన్న స్త్రీలను, ఉమ్మడి కుటుంబంగా కలిసి జీవించే కుటుంబ సభ్యులతో సంబంధాలు కూడా చేర్చబడ్డాయి. ప్రతిపాదిత చట్టం ప్రకారం సోదరీమణులు, వితంతువులు, తల్లులు, ఒంటరి మహిళలు లేదా దుర్వినియోగదారుడితో నివసిస్తున్న మహిళలు కూడా చట్టపరమైన రక్షణకు అర్హులు. ఏది ఏమైనప్పటికీ, భర్త లేదా మగ భాగస్వామి, ఏదైనా బంధువుపై ప్రతిపాదిత చట్టం కింద ఫిర్యాదు చేయడానికి భార్య లేదా వివాహ స్వభావంతో సంబంధంలో నివసిస్తున్న స్త్రీని బిల్లు అనుమతిస్తుంది.

## నగరంలో క్లౌడ్ నైన్ ఆసుపత్రి ప్రారంభం



**హైదరాబాద్, జూలై 9 (నిఘా న్యూస్):** మాతాశిశు సంరక్షణ కోసం దేశంలో ఉన్న ప్రీమియం జనన కేంద్రాల్లో ఒకటైన క్లౌడ్ నైన్ తన మూడో హాస్పిటల్ ను మంగళవారం కొంపల్లిలో హాస్పిటల్ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కిశోర్ కుమార్ ప్రారంభించినట్లు క్లౌడ్ నైన్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నితిన్ నాగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నగరంలో విస్తరణలో భాగంగా గత ఏడాది బంజారాహిల్స్, హైటెక్ సిటీతో పాటు ఈ ఏడాది మూడో యూనిట్‌ను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశంలో 12 నగరాల్లో మొత్తం 34 హాస్పిటల్స్ నెట్‌వర్క్ తో డెడికేటెడ్ బొటిక్ ఉమెన్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్ గా అవతరించిందన్నారు. గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఫెర్టిలిటీ రంగాల్లో క్లౌడ్ నైన్ ప్రత్యేకత కలిగి ఉందన్నారు.

## మల్లాపూర్ లో ఈటల కృతజ్ఞత సభ



**నాచారం, జూలై 9 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు మల్లాపూర్ లో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో గజమాలతో ఎంపీ ఈటల రాజేందర్ ను చిలుకానగర్ డివిజన్ బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. చిలుకా నగర్ బీజేపీ సీనియర్ నాయకులు కంచర్ల భరత్ రెడ్డి, గోనే శ్రీకాంత్,సతిష్ కుమార్, రామరాజు యాదవ్,అశోక్ కుమార్, అజయ్ గుప్తా,రాజేష్ తదితరులు బీజేపీ కార్యకర్తలు, వివిధ మోర్చా కార్యకర్తలు పాల్గొని ఈటల రాజేందర్ ను ఘనంగా సత్కరించారు.

## భర్తను చంపిన భార్యకు యావజ్జీవ శిక్ష



**నారాయణపేట, జూలై 9 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన మరాఠి శ్రీనివాసులు (35) అనుమానాస్పదంగా తన ఇంట్లో మరణించాడు. సుజాతకు ఇతారులతో అక్రమ సంబంధం ఉన్నందున తనకు అడ్డుగా ఉన్న భర్త మద్యం మత్తులో ఉన్నప్పుడు రాత్రి పడుకున్న తర్వాత భర్త మొకంపై దిండు పెట్టి చంపిందని ఒప్పుకొన్నారు. ప్రస్తుత సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ మురళీ ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏ ఎస్ ఐ శంకరయ్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ బాలఈరప్ప, శ్రీధర్, హనుమంతు సాక్షులను కోర్టులో వరుస క్రమంలో హాజరు పరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప వాదనలు వినిపించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి నేరస్తురాలైన మారటి సుజాత పై నేరం నిరూపన అయినందున నేరస్థురాలుకు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు 20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించడం జరిగిందని పేట డి.ఎస్.పి నల్లపు లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## కాచిగూడ ఇన్స్పెక్టర్ గా చంద్రకుమార్




**కాచిగూడ, జూలై 9 (నిఘా న్యూస్):** కాచిగూడ నూతన ఇన్స్పెక్టర్ కె.చంద్రకుమార్ బాధ్యతలు స్వీకరించారు. 1996 బ్యాచ్ కు చెందిన చంద్రకుమార్ నల్గొండ, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ లలో సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేశారు. 2012 ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన చంద్రకుమార్ రాచకొండ కమిషనరేట్ పరిధిలోని నేరేడ్మెట్, జవహర్ నగర్, యాచారం పోలీస్ స్టేషన్లలో, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని విజిలెన్స్, సిసిఎస్, స్పెషల్ బ్రాంచ్ లో పనిచేసి కాచిగూడ కు బదిలీపై వచ్చారు. కాచిగూడ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన 'నిఘా న్యూస్' తో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నివారణకు కృషి చేస్తానని తెలిపారు.రానున్న బోనాలు, మొహర్రం, వినాయక నవరాత్రి ఉత్సవాలు తదితర పండుగ సందర్భంగా ఏరియాలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని పగిడి మారి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి కొండన్న ఆధ్వర్యంలో గ్రామసభ నిర్ణయించారు. గ్రామసభలు గ్రామ పంచాయతీ కార్యదర్శి మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామ సభలో చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా వన మహోత్సవం మొక్కలు పంపిణీ చేశారు.

*-నారాయణపేట, జూలై 9 (నిఘా న్యూస్):*

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ

**పాలకుర్తి, జూలై 9 (నిఘా న్యూస్):** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మన ఊరు మన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ముత్తారంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావుతో కలిసి గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని భాస్కర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ" గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో పరిష్కారం కానీ సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరిష్కరించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధితో పాట ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన కార్యకర్తలందరిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు కంటికి రెప్పలా కాపాడుకుంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు



గాదపాక భాస్కర్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ గుగ్గిళ్ళ ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోన మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నల్ల మాస రమేష్ గౌడ్, మండల నాయకులు భూమ రంగయ్య, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజ్, కోలా వేణు, కున్సోత్ రవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుకతో రాష్ట్రం అభివృద్ధి



**శ్రీకాకుళం, జూలై 9 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే ఉచిత ఇసుక సరఫరా చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి నాంది పలకడం జరిగిందని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు బగాది శేషు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ,పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి నియోజకవర్గంలోని టెక్కలి కేంద్రంలో గల ఇసుక రీచ్ లో టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కుమార్, టెక్కలి తహసీల్దార్, మైనింగ్ ఏ.డి. ఆధ్వర్యంలో ఉచిత ఇసుక కార్యక్రమం మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హనుమంతు రామకృష్ణ,మట్ట పురుషోత్తం, మామిడి రాము,పోలాకి చంద్రశేఖర్,ఇప్పిలి జగదీష్,మెండ దమయంతి, పోలాకి షణ్ముఖ రావు,పొన్నాడ రాజారావు,దల్లి ప్రసాద్ రెడ్డి, పేరా మురళి, దాసరి వాసు,ప్రఫుల్ల పరిద,మల్లిపెద్ది మధు, ధోని బుజ్జి, తెలగవలస అప్పన్న, గున్న రమణ,చల్ల అప్పన్న,పంగ మన్మధ రావు,బెహర కాళీ,గూన సింహాచలం,సునీల్, చిరంజీవి,శ్యామ్,పొట్నూరు వినాయక రావు,పొట్నూరు శంకర్ టెక్కలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత రాజకీయాలపై దృష్టి ష్టి సారించాలి



### సిపిఐలో భారీగా చేరికలు

**కొత్తగూడెం, జూలై 9 (నిఘా న్యూస్):** మెరుగైన సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, ఆ పాత్రను యువకులు సమర్ధవంతంగా నిర్వహించినప్పుడే దేశం అభివృద్ధి సాదిస్తుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ఐదో వార్డు, ఫ్యూన్ బస్తీకి చెందిన పవన్, రత్నాకర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో 50 మంది యువకులు, అదేవిధంగా బాబు క్యాంపుకు చెందిన క్రాంతి కుమార్, అరుణ, సత్యం, ఇమ్రాన్, నాగిని రమేష్,వికాస్, శేఖర్ నేతృత్వంలో 40 కుటుంబాలు కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకటేశ్వర్లు సమక్షంలో సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల్లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందంబంగా కూనంనేని మాట్లాడుతూ యువత అసాంఘిక శక్తులవైపు ఆకర్శితులైతే దేశానికి ప్రమాదం ఏర్పడుతుందని, ఇలాంటి శక్తులపట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. సిపిఐ అనుబంధ యువజన సంఘం, అనుబంధ ప్రజా సంఘాల్లో భాద్యత తీసుకొని ప్రజలకు సేవలందించడం ద్వారా, ప్రజా సమస్యలపై స్పందించి ఉద్యమాలు నిర్వహించడం ద్వారా పార్టీని మరింత విస్తరించాలని సూచించారు. కార్యక్రమంలో సిపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, చుంచుపల్లి సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, మాజీ ఉప సర్పంచులు పొలమూరి శ్రీను, యంగ్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎంసి కమిషనర్ రాజీనామా చేయాలి



**మేడిపల్లి, జూలై 9 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు తమ మనోభావాలను కించపరిచే విధంగా ప్రవర్తించారని కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చే వన మహోత్సవం కార్యక్రమం అనంతరం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడునని చెప్పారు. 11 గంటలకు నిర్వహించబడునని ఎజెండా పంపించారన్నారు. గత నాలుగు నెలలుగా ఎటువంటి సమావేశాలను ఏర్పాటు చేయలేదన్నారు. ముందుగా వచ్చిన మమ్ములను పట్టించుకోకుండా కమిషనర్ అలసత్వం వహించారని, గంటకు పైగా పట్టించుకోకుండా మమ్ములను అవమాన పరిచారని అన్నారు. అనుకున్న సమయానికి మేయర్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కానీ పక్షంలో డిప్యూటీ మేయర్ కు చార్జ్ ఇవ్వవలసిన కమిషనర్ ఇవ్వకుండా అలసత్వం వహిస్తూ తమ మనోభావాలను కించపరిచేలా ప్రవర్తించారని అన్నారు. ఇందుకు కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు.



బల్కం పేట శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని నల్లకుంట డివిజన్ లోని గోల్నాక మార్కెట్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె.శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గరిగంటి రమేష్ తదితరులు.

*-నల్లకుంట, జూలై 9 (నిఘా న్యూస్):*

## విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి



**మధిర, జూలై 9 (నిఘా న్యూస్):** విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మధిర మండల పరిధి మల్లవరం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. సోమవారం రాత్రి కురిసిన వర్షం భారీ ఈదురు గాలులతో పొలంలో మెయిన్ లైన్ వైరు కిందికి జారి మచ్చ వెంకటేశ్వరరావు కు చెందిన పాడి గేదెను మేతకు తీసుకెళ్లగా పొలంలో పడి ఉన్న మెయిన్ లైన్ విద్యుత్ తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది.దీంతో రూ.లక్ష రూపాయల విలువ గల గేదె చనిపోయిందంటూ రైతు మచ్చ వెంకటేశ్వరరావు రోదించాడు. తనది మధ్య తరగతి కుటుంబం అని ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని వేడుకున్నాడు. ఈ సందర్భంగా స్థానిక మహిళా రైతు మండదపు రాణి మాట్లాడుతూ మచ్చ వెంకటేశ్వరరావుది పేద కుటంబమని విద్యుత్ ఘాతంతో మృతి చెందిన గేదెకు ప్రభుత్వం నష్ట పరిహారం గేదె యాజమాని మచ్చ వెంకటేశ్వరరావుకి చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఇసుక పాలసీ అభినందనీయం



**గాజువాక, జూలై 9 (నిఘా న్యూస్):** ఉచిత ఇసుక పాలసీ వలన భవన నిర్మాణరంగం ఊపందుకుందని గాజువాక ఎమ్మెల్యే శ్రీనివాసరావు అన్నారు.ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత ఇసుక విధానం వల్ల హర్షం వ్యక్తం చేస్తూ పాత గాజువాక పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం కూటమి నేతలతో కలసి భవన కార్మికులకు మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్ధం తీసుకున్న నిర్ణయం పై వైసిపి అనవసర రాద్ధాంతం చేస్తుందన్నారు.

## మొక్కలు నాటిన విద్యార్థులు



**పెద్దపల్లి, జూలై 9 (నిఘా న్యూస్):** శ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలు మంగళవారం పాఠశాలలో మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య స్థానిక నర్సరీ నుంచి అయిదారు రకాల మొక్కలను తెప్పించడంతో పిల్లలు వాటిని పాఠశాల ఆవరణలో నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ చెట్ల వల్ల మనకు చాలా ఉపయోగాలున్నాయని, చెట్లు ప్రాణవాయువునిచ్చి, మనకు హానిచేసే కార్బన్ డయాక్సైడ్ ను పీల్చుకుంటాయన్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ స్కూల్లోనే కాకుండా తమ ఇంటి పరిసర ప్రాంతాల్లోని ఖాళీస్థలాల్లో కనీసం 50 నుంచి 100 చెట్లు నాటి, వాటిని సంరక్షించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, అటెండర్ లింగయ్య, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ నిర్లక్ష్యంతో ఖాళీ బూడిదైన గడ్డివాము



**లోకేశ్వరం, జూలై 9 (నిఘా న్యూస్):** లోకేశ్వరం మండలంలోని వట్టోలి గ్రామంలో సోమవారం రాత్రి విద్యుత్ తీగలు ఒక్కదానికొకటీ తగలి షార్ట్ సర్క్యూట్తో ఆ గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి సంబంధించిన 100 గడ్డి కట్టలు కాళీ బూడిద అయిపోయిన ఘటన చోటుచేసుకుంది ఇది నిండు నిర్లక్ష్యం విద్యుత్ అధికారుల చూసి చూడనట్టు వివరిస్తున్నారని ఆయన వాపోయారు. ఇదివరకు రెండుసార్లు విన్నవించిన పట్టించు కోవడంలేదని ప్రాణం నష్టం జరిగితే గాని స్పందించరా విద్యుత్ అధికారులని ప్రశ్నిస్తున్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు

### జిహెచ్ఎంసి డిసి మారుతి దివాకర్



**నల్లకుంట, జూలై 9 (నిఘా న్యూస్):** రోడ్లపై, బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేసే వారికి వెయ్యి రూపాయల జరిమానా విధించడంతో పాటు, వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని జిహెచ్ఎంసి సర్కిల్ -16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ అన్నారు. నల్లకుంట డివిజన్ లోని టిఆర్టి క్వార్టర్స్ లోని జీవీపీ పాయింట్ ను జిహెచ్ఎంసి అధికారులు తొలగించి అక్కడ అందమైన ముగ్గులు వేయించి క్యారం బోర్డ్ ను ఏర్పాటు చేశారు. ఈ జీవిపి పాయింట్ ను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, నల్లకుంట కార్పొరేటర్ అమృతలతో కలిసి డీసీ మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ ఇండ్లలో పోగయ్యే చెత్తను స్వచ్ఛ ఆటోలలో వేయాలని ఆయన ప్రజలకు సూచించారు. కొంతమంది చెత్తను తీసుకొచ్చి జివిపి పాయింట్లలో వేస్తున్నారని, తద్వారా పారిశుద్ధ సమస్య తలెత్తుతుందని తెలిపారు. ఇందులో భాగంగా నల్లకుంట డివిజన్ లోని జివిపి పాయింట్లను అంచలంచెలుగా ఎత్తి వేసినట్లు ఆయన తెలిపారు.

## వేతనాలు పెంచాలని ఆశాల వినతి



**రాజోలి, జూలై 9 (నిఘా న్యూస్):** రాజోలి మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు కు తమ డిమాండ్ల తో కూడిన వినతిపత్రంను ఆశాలు అందజేశారు. ఆశా లకు ఫిక్సెడ్ వేతనం ఇవ్వాలని, కరోనా కష్ట కాలంలో ప్రజలకూ సేవలు చేశామని తమను కార్మికులుగా ప్రభుత్వం గుర్తించాలని తదితర డిమాండ్ల లేఖ లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్, రంజిత్ కుమార్, ఆశాలు పాల్గొన్నారో.

## ఈటలను సన్మానించిన మాజీ కౌన్సిలర్ కేశవరం



**నాచారం, జూలై 9 (నిఘా న్యూస్):** అత్యధిక మెజారిటీతో గెలిపించిన మల్కాజ్ గిరి ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపే ఉద్దేశ్యంతో తెలంగాణ ఉద్యమకారుడు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఉప్పల్ నియోజకవర్గం కృతజ్ఞతా సభను మల్లాపూర్ వి ఎన్ ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు ఘనంగా ఈటల రాజేందర్ ను సత్కరించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బేతి సుభాష్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం చేసిన కాంగ్రెస్

### అమీన్ పూర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బిజెపి ధర్నా





**పటాన్ చెరు, జూలై 9 (నిఘా న్యూస్):** రైతులకు మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదేల్లి రవీందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఆరోపించారు. రైతు సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అమీన్ పూర్ మండల బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో అమీన్ పూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, ప్రధాని రైతు పథకాలు అమలు చేయాలని, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అమీన్ పూర్ తహసీల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు,అంజిరెడ్డి,శ్రీహరి,బీజేపీఉపాధ్యక్షులు రమాదేవి, నాయకురాలు లత, సంధ్య, శంకర్, పెద్ద వీరేష్, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెూం మంత్రితో కింజారపు భేటీ



**విశాఖపట్నం, జూలై 9 (నిఘా న్యూస్):** రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ను విశాఖలోని వారి స్వగృహంలో విశాఖ సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి కింజారపు ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభాకర్ మంత్రి కింజారపు అచ్చం నాయుడు సోదరుడు ఇటీవల బదిలీపై విశాఖకు వచ్చారు. శాంతి భద్రతల విషయంపై హెూం మంత్రితో చర్చించారు.

## అంబర్ పేటలో ఎమ్మెల్యే పాదయాత్ర



**అంబర్ పేట్, జూలై 9 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ డివిజన్ రఘునాథ్ నగర్ బస్తీలో మంగళవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునాథ్ నగర్ లో ఉన్నటువంటి సమస్యలు సిసి రోడ్డు గురించి ప్రధానంగా చర్చించి ఎక్కడెక్కడ ప్యాచ్ వర్క్ అవసరం ఉంటుందో అక్కడ పని పూర్తి చేసి, నూతన రోడ్డు ఎస్టిమేషన్ వర్క్ కూడా చేయాలని అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ వాటర్ వస్తుండడంతో సంబంధిత అధికారులను పిలిపించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, స్వచ్ఛమైన మంచినీరు ప్రతిరోజూ ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని, అవసరమైన చోట నూతన డ్రైనేజీ లైన్లు వేయాలని అధికారులకు సూచించారు.అలాగే వీధి దీపాలను పరిశీలించి ఎక్కడెక్కడ మరమ్మతులు అవసరమో అక్కడ మరమ్మతులు చేయించి, వీధి దీపాలు లేనిచోట కొత్త వాటిని బిగించాలని అధికారులను ఆదేశించారు.



నల్లకుంట డివిజన్ లోని టిఆర్టి క్వార్టర్స్ విద్యానగర్ రైల్వే స్టేషన్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలోని విద్యుత్ ట ట్రాన్స్ ఫార్మర్ పరిసరాలు మట్టి కుప్పలు పేరుకుపోయి చెట్ల పొదలతో ప్రమాదకరంగా తయారైంది. టిఆర్టి కి చెందిన ఖాళీ స్థలంలో కొత్తగా ఇండ్లు కట్టేవారు వెస్ట్ మెటీరియల్ తీసుకొచ్చి ఇక్కడ డంప్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

*–నల్లకుంట, జూలై 9 (నిఘా న్యూస్):*

## లయన్ కొండా విజయ్ కి ప్రశంసా పత్రం



**శేరిలింగంపల్లి, జూలై 9 (నిఘా న్యూస్):** చందానగర్ కు చెందిన లయన్ కొండ విజయ్ కి అంతర్జాతీయ లయన్స్ అధ్యక్షుడి నుండి ప్రశంసా పత్రం అందుకున్నారు. లయన్స్ క్లబ్ లో తన దైన సేవలను అందచేస్తున్న సదర్భంగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబూరావు చేతుల మీదుగా కొండ విజయ్ ప్రశంస్రా పత్రం పొందారు. సోమవారం రాత్రీ నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంస్రా పత్రం పొందారు. లయన్స్ క్లబ్ ఇంటెర్నేషనల్ నుండి కొండ విజయ్ ప్రశంస్రా పత్రం పొందడం పట్ల పలువురు లయన్స్ సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ సభ్యులు అభిందనలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మేడిపల్లి, జూలై 9 (నిఘా న్యూస్):** విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను కత్తిరించడం కోసం, మెయింటెనెన్స్ పనులకి గాను 33/11 కేవీ సబ్‌స్టేషన్ పర్వతపూర్ 11కేవి విష్ణు పూరి ఫీడర్ వెలువడింది. ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పూర్తిగా షట్‌డౌన్ ఉంటుంది. విష్ణుపురి కాలనీ లేక్ వ్యూ కాలనీ భావనాయ్ నగర్ పన్నాల ఎన్‌క్లేవ్ సాయి కృష్ణ నగర్ ఫేజ్–%×, ××% వినాయకన్ నగర్సాయి ఐశ్వర్య కాలనీ రోడ్ నెం 3, రోడ్ నెం.06 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. దయచేసి డిపార్ట్‌మెంట్‌కు సహకరించండని ఆర్. సత్యనారాయణ రెడ్డి ఏఈ/ఓపీ/పీర్జాదిగూడ ఓ ప్రకటనలో తెలిపారు.

## పెండింగ్ కేసులను పూర్తి చేయాలి

### వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య



**పాలకుర్తి, జూలై 9 (నిఘా న్యూస్):** వర్ధన్నపేట ఏసిపి కార్యాలయంలో ఏసిపి అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం నెలవారీ నేర సమీక్షను ఏసిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ నేర సమీక్షా సమావేశానికి వర్ధన్నపేట, పాలకుర్తి సీఐలు, వర్ధన్నపేట, రాయపర్తి, జఫర్‌ఘడ్, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్ఐలు హాజరయ్యారు. నేరాలను సమీక్షించి, పెండింగ్‌ను తగ్గించేందుకు వీలైనంత త్వరగా కేసులను ఖరారు చేయాలని ఏసీపీ ఆదేశించారు.

# తప్పుడు ఆరోపణల వల్లే చెక్ పవర్ తొలగించారు

- కలెక్టర్ విచారణ కోరి నిర్దోషిగా నిరూపించు కున్నాను
- మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి



**బాలాపూర్, జూలై 9 (నిఘా న్యూస్):** తన పదవీ కాలంలో ఎటువంటి అవినీతిని తానుకాని తన బందువులు చేయలేదని బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి తెలిపారు. బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్గంటి అర్జున్ తనపై చేసిన ఆరోపణల నేపథ్యంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో ఆయన కూడా వార్డు సభ్యులుగా ఉన్నారని, గ్రామ అభివృద్ధిలో ఆయన పాత్రతో పాటు వార్డు సభ్యులు, అధికారుల పాత్ర కూడా ఉందని ఆయన అన్నారు. తన పదవీ కాలంలో రాష్ట్రంలోని రెండవ ఉత్తమ గ్రామ పంచాయతీ గా ఎన్నికైన అవార్డు తీసుకున్నదని గుర్తుచేశారు. జార?ండ్ వంటి రాష్ట్రాలు తమ గ్రామం ఎలా అభివృద్ధి చెందిందో తెలుసుకోవడానికి అధ్యానానికి వచ్చారని తెలిపారు. తాను అవినీతి పరుడునని పదవీకాలం ముగిసిన ఇరవై సంవత్సరాలకు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. తాను సర్పంచ్ గా నిక్కచ్చిగా. నిజాయితీగా పరిపాలన చేశానని అన్నారు. తాను అవినీతికి పాల్పడితే తన సోదరులు నేటికీ వీధి వ్యాపారులుగా ఎందుకుంటారని ప్రశ్నించారు. తాను అవినీతి చేయలేదని, తన పాలకవర్గంపై వచ్చిన 16అభిశంసన లతోనే తాత్కాలికంగా చెక్ పవర్ నిలిపివేశారని అన్నారు. వార్డు సభ్యునిగా అర్జున్ పై కూడా రూ నాలుగున్నర లక్షల అవినీతి వచ్చిందని, అయితే అతను అవినీతి చేసినట్లేనా అని ప్రశ్నించారు. తనపై వచ్చిన అభిశంసనలపై తానే స్వయంగా కలెక్టర్ విచారణ కోరానని, 16అంశాలపై పది రోజులపాటు విచారణ జరిపి తప్పుడు ఆరోపణలు చేశారని, చెక్ పవర్ తిరిగి తనకు ఇచ్చారని సదరు సభ్యునికి తెలుసని, రాజకీయంగా అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తన హయాంలో బడంగ్పేట్ గ్రామ పంచాయతీలో చేసిన ప్రతి వెంచర్ లో సర్పంచ్ బడంగ్పేట్ అని ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించానని అన్నారు. తన ఐదేళ్ల పదవీ కాలంలో ఎంత సంపాదించానో, అర్జున్ సర్పంచ్ గా ఉన్న ఐదేళ్లలో ఆయన ఎన్ని ఆస్తులు పోగు చేసుకున్నారో ఒక ఎంక్వైరీ కమిటీ వేయాలని సవాలు విసిరారు. తన నిజాయితీకి మెచ్చి అప్పటి బిల్డర్లు 65 లక్షల రూపాయలు ఇవ్వగా దానిలో నలభై లక్షల రూపాయలతో గ్రామ ప్రజలందరి ఆమోదంతో దేవాలయం నిర్మించామని తెలిపారు. ఇప్పటికైనా తన ఆస్తులపై దర్యాప్తు జరుపుకోవచ్చని, అనవసర, నిరాధార ఆరోపణలు చేస్తూ తన పరువు తీసుకోవద్దని, ఇప్పటికీ ఓ ప్రజా ప్రతినిధిగా ఆయన పై గౌరవం ఉందని అన్నారు.

# వరల్డ్ కప్ విజేతకు వాకర్స్ అభినందనలు



### వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉప్పు సత్యనారాయణ

**హైదరాబాద్, జూలై 9 (నిఘా న్యూస్):** ఇటీవల టి 20 క్రికెట్ ఛాంపియన్ గా నిలిచిన భారత టీమ్ కు అంబర్పేట్ వాకర్స్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది. అదేవిధంగా ఇండియన్ క్రికెట్ టీం సభ్యుడు హైదరాబాద్ వాసి సిరాజ్ కు కూడా అసోసియేషన్ అభినందనలు తెలిపింది. అంబర్పేట్ సిపిఎల్ గ్రౌండ్ లో ఈ మేరకు అసోసియేషన్ అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సీనియర్ మెంబర్ ఉప్పు సత్యనారాయణ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ 17 సంవత్సరముల తర్వాత టి20 వరల్డ్ కప్ లో ప్రపంచ ఛాంపియన్ గా నిలిచిన ఇండియన్ టీంకు అభినందనలు తెలిపారు. టి20 టీంకు స్ఫూర్తి దాయకమైన కెప్టెన్ రోహిత్ అని అభినందించారు. టి20 ఫైనల్ లో సౌత్ ఆఫ్రికా పై అనిర్వచనియమైన అద్భుతమైన క్యాచ్ పట్టి కీలక దశలో గెలుపు అంచులకు తీసుకువెళ్లిన స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ కు, ఫైనల్ మ్యాచ్ లో అద్భుతమైన బ్యాటింగ్ చేసిన కోహ్లికి, చివరి ఓవర్ లో అద్భుతమైన బౌలింగ్ చేసిన పాండ్యాను ఆయన అభినందించారు. అదేవిధంగా టి 20 భారత టీం సభ్యులందరికీ, ముఖ్యంగా స్ఫూర్తిదాయకమైన కోచింగ్ బాధ్యతలు నిర్వర్తించిన రాహుల్ ద్రావిడ్ కు అభినందనలు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో వాకింగ్ గ్రూప్ సభ్యులు కుంబర్తి ప్రభాకర్, దయానంద్, ఉప్పు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఆర్టీసీ రాములు, అశోక్, పూజారి సోమయ్య గౌడ్, తండు అంజయ్య గౌడ్, పద్మ పాండురంగం, రుద్రారపు జగదీష్, దేవరుప్పుల ఆంజనేయులు, దేవరుప్పుల కుమారు, దేవరుప్పల బాలకృష్ణ, దేవరూప్పుల విజయ్ కుమార్, నరసింహులు, శేఖర్, మనోజ్ యాదవ్ నక్క రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ టీం సభ్యులందరికీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



### ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి, మండల విద్యాధికారి జయ రాములు

**పెబ్బేరు ,జూలై 9 (నిఘా న్యూస్):** మహిళలకు చట్టాలపై కనీసం అవగాహన ఉండాలని, ముఖ్యంగా పాఠశాలల బాలికలకు సైబర్ నేరాలపై అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నదని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై మంగళవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై హరిప్రసాద్ రెడ్డి మండల విద్యాధికారి జయరాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, పిల్లలు మొబైల్ ఫోన్లు వినియోగించడంపై తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని తెలియజేయాలని పేర్కొన్నారు. నేటి సమాజంలో ఇంటర్నెట్‌లో జరుగుతున్న మోసాలు,వాటి నుంచి ఎలా రక్షించుకోవాలని అవగాహన కల్పించారు. ఫేస్‌బుక్, వాట్సప్‌ల్లో గుర్తుతెలియని వారితో పరిచయం వంటి విష యాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మండల విద్యాధికారి జయరాములు మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, సిడిపిఓ లక్ష్మమ్మ, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ అశోక్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తాం

### జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, జూలై 9 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ 21పరిధిలో అక్రమ నిర్మాణాలను మంగళవారం కూల్చివేతలు చేపట్టారు. సర్కిల్‌లోని మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నాయని అధికారులకు ఫిర్యాదులు అందడంతో అయ్యప్ప సొసైటీలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు.పిల్లర్లను తొలగించటంతో పాటు స్లాబ్‌లను నేలమట్టం చేశారు. కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలో పెద్ద ఎత్తున యంత్రాలతో తెల్లవారు జాము నుంచే అక్రమ కట్టడాలను పూర్తి స్థాయిలో కూల్చివేశారు. అనుమతుల్లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా కూల్చివేతలు తథ్యమని అధికారులు స్పష్టం చేశారు. గడచిన వారం రోజులుగా అయ్యప్ప సొసైటీలో ఈ కూల్చివేతలు కొనసాగుతున్నాయని తెలిపారు.కొన్ని నిర్మాణాలు ప్రాథమిక దశలో ఉన్నప్పుడే వాటిని కూల్చివేస్తున్నామని, ఏండ్ల తరబడి ఇక్కడ అక్రమ కట్టడాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని,వాటిపై అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించటంతో అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అధికారులు తెలిపారు. ఖానామెట్ లో సర్వే ఆఫ్ ఇండియాలో ఇండియాలో ఓపెన్ ప్లాట్,అయ్యప్ప సొసైటీలో పలు



ప్లాట్ నంబర్ లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.ఇకపై ఎటువంటి అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని,కూల్చి వేతల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. నిబంధనకు లోబడి నిర్మాణాలు చేపట్టాలని, అక్రమంగా నిబంధనలకు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మానస నగర్ లో గల రేణుక ఎల్లమ్మ ఆలయంలో జరిగిన కళ్యాణానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మురళి గౌడ్, ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, రాజు గౌడ్, విష్ణువర్ధన్ గౌడ్, శివ గౌడ్, పుట్ట గిరి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

*–మేడిపల్లి, జూలై 9 (నిఘా న్యూస్):*

## ఉప్పల్ భగాయత్ లో పోలీసుల తనిఖీలు

### ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి



**ఉప్పల్, జూలై 9 నిఘా న్యూస్):** ఉప్పల్, రామంతపూర్ భగాయత్ లలో సోమవారం రాత్రి 9 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు మల్కాజ్గిరి ఏసీపీ, ఉప్పల్ ఇన్స్పెక్టర్, ఒక ఆర్మీ ప్లాటూన్ ఫోర్స్ తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహన తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. హోటల్, షాపుల యజమానులు అర్ధరాత్రి వరకు వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్ధరాత్రి వేళ అనుమానస్పదంగా ఎవరైనా తిరిగిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయని మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి, ఎన్ ఎలక్షన్ రెడ్డిలు హెచ్చరించారు. పోలీసులు సూచించిన సమయాలనుతప్పక పాటించి తమతో సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## డెంగ్యూ నివారణపై అవగాహన

### డాక్టర్.హేమంత్ కుమార్



**వికారాబాద్, జూలై 9 (నిఘా న్యూస్):** సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని డాక్టర్ హేమంత్ కుమార్, కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్. ఫకీరప్ప వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొంబరస్ పేట్ మండల పరిధిలోని చెట్టుపల్లి తండాలో ఆరోగ్య బృందంతో కలిసి డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలను సూచించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి మణిమాల, ఆరోగ్య కార్యకర్త శారద, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాగీ సుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ గా ఎండి షాదుల్

**కంగ్టి, జూలై 9 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ నియోజికవర్గం పరిధి లో కంగ్టి మండల జంగీ (బి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డీ షాదుల్ ను రాష్ట్ర సుగర్ కమీషనర్ మంగళవారం మాగి షుగర్ ఫ్యాక్టరీ సంబంధించిన సిడిసి చైర్మన్ గా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.



ఈ సందర్భంగా షాదుల్ సాబ్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర ఐటీ అండ్ భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డికి. జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుకి. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకి. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు డిసిసి జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు షుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

## మేడ్చల్ 20 వ వార్డులో వన మహోత్సవం



**మేడ్చల్, జూలై 09 (నిఘా న్యూస్):** వన మహోత్సవం 2024 లో భాగంగా మేడ్చల్ మునిసిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి, మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డితో కలిసి 20వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా వివిధ రకాల పూల మొక్కలు ఇంటింటికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మొక్కలు తీసుకున్న ప్రజలు వాటి పరిరక్షించి వన మహోత్సవ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి, మెప్మా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొజిషన్ లేక కండిషన్ తప్పిన జగ్గారెడ్డి

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చేకూరు శేఖర్ బాబు



**మధిర, జులై 9 (నిఘా న్యూస్):** తెలంగాణలో తెలుగుదేశం పార్టీని ముందుపెట్టి బీజేపీ రాజకీయం ప్రారంభించిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి చంద్రబాబు నాయుడు ఉద్దేశించి విమర్శించటాన్ని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి.శేఖర్ బాబు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విభజన సమస్యలను పరిష్కరించుకోవటానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవచూపారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించటంతో రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఈ నెల 6 న ప్రజాభవన్ సాక్షిగా చర్చ జరిగిందని,దీనిని వక్రీకరించి రాజకీయం చేయటం కోసం చంద్రబాబు ఈ అంశాన్ని ఎంచుకొన్నారని మాట్లాడటం అర్ధరహితమని చేకూరి.శేఖర్ బాబు తప్పుబట్టారు. 10 సంవత్సరాల తర్వాత చంద్రబాబు ఎంట్రీ ఇచ్చారని అనటమంటే రాజకీయంగా పొజిషన్ లేక కండీషన్ తప్పి జగ్గారెడ్డి మాట్లాడటమే అన్నారు, 2018 లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మహాకూటమి తరపున చంద్రబాబు ఎన్నికల ప్రచారానికి రాలేదా అని ప్రశ్నించారు. 2022 డిశంబర్ లో ఖమ్మం వేదికగా చంద్రబాబు పాల్గొన్న భారీ బహిరంగసభ జరిగితే జన ప్రభంజనం అందరూ చూశారని, అక్రమ అరెస్టు సందర్భంగా చంద్రబాబుకు సంఫీ బావంగా హైదరాబాద్ లో ప్రజలు ఉద్యమించారని, అలాగే హైదరాబాద్ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకుని అందుకు కృతజ్ఞతగా నిర్వహించిన బహిరంగసభకు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలు,వివిధ రంగాల వారు లక్షలాదిగా ప్రజలు పాల్గొని అభిమానం చాటుకొన్నారని గుర్తుచేశారు. తెలంగాణలో రాజకీయం చేయటానికి టీడీపీ కి గాని చంద్రబాబు కు గాని అడ్డదారులు అవసరం లేదని ఎప్పుడైనా ఎక్కడైనా నేరుగా ప్రత్యక్ష రాజకీయ కార్యాచరణ చేపట్టే దమ్ము,సత్తా రెండూ వున్నాయని శేఖర్ బాబు అన్నారు. తెలంగాణలో గత నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేసుంటే కాంగ్రెస్ కు అధికారం దక్కివుండేది కాదు అని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించారని గుర్తు చేశారు.కొందరు చేసే వ్యాఖ్యలు తెలంగాణకు లేదా కాంగ్రెస్ కు రాజకీయంగా ఎటువంటి మేలు చెయ్యవని ఇలా అడ్డదిడ్డంగా కె.సి.ఆర్,కె.టి.ఆర్ మాట్లాడి ఫలితం అనుభవించారని అంటూ జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో గేమ్ ఆడినట్లు తెలంగాణలో ఆడాలని చూస్తున్నారనటం హాస్యాస్పదమని, ఆంధ్రప్రదేశ్ లో జరిగింది ధర్మ యుద్ధమని అందులో ప్రజలే భాగస్వాములై ఊచకోత కోసి రాక్షస సంహారం గావించారని దేశం యావత్తు ప్రపంచమే తెలుగునేల వైపు చూసిందని ఇప్పుడున్న రాజకీయ పరిస్తితి ఏంటని, ఒకరు ఆడమన్నట్లు ఆడటం కాదు ఆ మాటకొస్తే టి.డి.పి చంద్రబాబు ఆడమన్నట్లు ఆడాల్సిన రాజకీయ అనివార్య పరిస్తితి ఏర్పడిందన్నారు. ఇదే జగ్గారెడ్డి మెదక్ లోక్ సభ కు గతంలో ఉప ఎన్నిక జరిగినప్పుడు బిజెపి అభ్యర్ధిగా పోటీ చేసి టిడిపి మద్ధతు కోసం హైద్రాబాద్ పార్టీ కార్యాలయం ఎన్.టి.ఆర్ ట్రస్టుభవన్ లో చంద్రబాబు వద్ధకు రావటం జరిగిందని చేకూరి శేఖర్ బాబు వెల్లడించారు.

## ఘనంగా సీతక్క పుట్టినరోజు వేడుకలు



**సికింద్రాబాద్, జూలై 9 (నిఘా న్యూస్):** సీతాఫల్మండిలో ఏఐసీసీ, ఓబిసి నాయకులు హైకోర్టు న్యాయవాది నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్ ఇంటిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మ ధిక్కార వారసత్వాన్ని, కొమరం భీమ్ పోరాట తత్వాన్ని పునికిపుచ్చుకున్న మంత్రి సీతక్క, తన మన అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకునే సీతమ్మ ధనసరి సీతక్క అని ఆయన కొనియాడారు. ఆదివాసి దేవత సమ్మక్క సారక్క ఆశీస్సులతో భవిష్యత్తులో హోం మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ సీతక్క ఆర్థికంగా రాజకీయంగా ఆయురారోగ్యములతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని, ఆదివాసి దేవతను వేడుకుంటున్నామని నాగుల కృష్ణ కుమార్ గౌడ్ అన్నారు.

## మాజీ ఎంపీపీని పరామర్శించిన తుమ్మల



**దమ్మపేట, జూలై 9 (నిఘా న్యూస్):** దమ్మపేట మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పానుగంటి సత్యం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు, ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ పానుగంటి సత్యం దమ్మపేటకు దమ్మపేట ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివని తెలియజేశారు, అదేవిధంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలపాటి రామచంద్ర ప్రసాద్, పోతినేని శ్రీరామ వెంకటరావు, కె.వి సత్యనారాయణ, పగడాల రాంబాబు, చిన్నశెట్టి చిట్టిబాబు, కందుల వెంకటేశ్వరరావు, గడ్డిపాటి సత్యం, అలానే ఆ వీధికి చెందిన పిట్టల శ్రీనివాసరావు, యార్లగడ్డ రాంబాబు, పానుగంటి చిట్టిబాబు, పిట్టల సతీష్, లాలు, గణేష్, వంశీ, శివ, తదితరులు పాల్గొన్నారు.


## సీజనల్ వ్యాధులపై డిసి సమీక్ష



**రాజేంద్రనగర్, జులై 9 (నిఘా న్యూస్):** రానున్న వర్షాకాలంలో అంటూ వ్యాధులపై రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఉప కమిషనర్ రవికుమార్ ఎంటోమొలోజీ శానిటేషన్ వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు డిసి మాట్లాడుతూ..రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్య నిర్వహణ ప్రతిరోజు తప్పకుండా చేపట్టి చెత్తను డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు. డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా తదితర దోమ వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో,సీనియర్ ఎంటోమోలోజిస్ట్ నామాల శ్రీనివాస్ శానిటేషన్ విభాగం అధికారి శ్రీనివాసులు ఏఈ ఉదయ్ కిరణ్ డాక్టర్ రేఖ పి.హెచ్.సి, హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ శివకుమార్, ఎస్ఎఫ్ఏ,లు జగన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కూరుకుల్ల అలంకరణలో భద్రకాళి అమ్మవారు

### నాలుగో రోజుకు చేరుకున్న శాకాంబరి ఉత్సవాలు



**వరంగల్, జులై 9 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలోని ప్రసద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహూత్సవములు మంగళవారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు శాకంభరీ ఉత్సవ నిర్వహణలోని నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి, షోడశీ క్రమాన్ని అనుసరించి ఉదయం "కురుకుల్లా"గా సాయంకాలం "భేరుండా" గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారు. భేరుండా మాత భక్తులను పాపములను క్షమింపజేయునని ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తెలిపారు.

# అధికారులతో వాగ్వాదానికి దిగుతున్న దృశ్యం




- అక్రమ నిర్మాణాల కూల్చివేతల్లో దాడులు
- పోలీసులకు ఫిర్యాదు చేస్తాం లిటౌన్ ప్లానింగ్ ఎసిపి ఖాదీరుల్లా

**రాజేంద్రనగర్, జులై 9 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ పట్టణ ప్రాణాళిక విభాగం అధికారి ఖబీరుల్లా ఉక్కు పాదం మోపుతున్నారు.ఈ మేరకు సర్కిల్ పరిధి హైదర్ గూడ అంబియన్స్ ఫోర్ట్ సమీపంలో రోడ్డుకు ఆనుకుని హరి ఓం పైపుల పరిశ్రమ యజమానులు అక్రమంగా షెడ్డును నిర్మించారు.దీంతో రోడ్డుకు అడ్డంగా అక్రమంగా షెడ్డును నిర్మిస్తున్నారని స్థానికుల నుండి పలుమార్లు ఫిర్యాదులు అందడంతో అధికారుల ఆదేశానుసారం టౌన్ ప్లానింగ్ విభాగం చైన్మన్ అక్కడకు వెళ్లి షెడ్డును తొలగించాలని చెప్పిన పెడ చెవిన పెట్టారు. దీంతో మంగళవారం ఉదయం అక్రమ షెడ్డును కూల్చేందుకు ఖాదరుల్లా ఖాబిర్ తమ సిబ్బందితో అంభియన్స్ ఫోర్ట్ వద్దకు చేరుకుని అక్రమంగా నిర్మించిన షెడ్డును తొలగిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఖాదరుల్లా, చైన్మన్,రమేష్,ల పై దాడి చేసేందుకు సదరు వ్యక్తులు దూసుకొచ్చారు.ఇవేమీ పట్టించుకోకుండా చాకచక్యంగా వ్యవహరించి షెడ్డును కూల్చివేశారు. ఖాదరుల్లా మాట్లాడుతూ..రోడ్డును ఆక్రమించి అక్రమంగా షెడ్డును నిర్మించడమే కాకుండా తమపై దాడి చేసేందుకు దూసుకు వచ్చారని అన్నారు. గృహ నిర్మాణానికి మున్సిపల్ నుండి అనుమతులు పొంది వ్యాపార సముదాయా భవనాన్ని నిర్మించారని, నోటీసులను జారీ చేసి త్వరలో చర్యలు తీసుకుంటామని సదరు వ్యక్తులను హెచ్చరించారు.దాడి చేసేందుకు ప్రయత్నించిన వారందరిపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామన్నారు. అలాగే మైలార్దేవపల్లి డివిజన్ పరిధి లేక్ వ్యూ వెంచర్ లో అక్రమంగా వెలసిన నిర్మాణాలను కూల్చివేశారు.ఈ కూల్చివేతల్లో టౌన్ ప్లానింగ్ సెక్షన్ టిపిఎస్ఓ కబీర్ చైర్మన్ రమేష్ జగదీష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల అభివృద్ధికి 3.99కోట్ల ప్రతిపాదనలు

- నూతన పాలిటెక్నిక్, నవోదయ, జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి
- ఐటి హబ్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు సుముఖత
- పాల్వంచ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చేందుకు హామీ



**కొత్తగూడెం, జులై 9 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల పరిస్కారానికి కావాల్సిన రూ.3.99కోట్ల నిధులకు సంబందించిన నివేదికను ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశంకు అందించినట్లు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.2.25కోట్లు, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.84లక్షలు, లక్ష్మీదేవిపల్లి ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు రూ.90 లక్షల ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు. ఈ నిధులతో అదనపు గదులు, భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు వెచ్చించనున్నట్లు తెలిపారు. త్వరలో ఈ నిధులు మంజూరు చేసేందికు ప్రిన్సిపాల్ సెక్రటరీ హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో నవోదయ విద్యాలయం, సుజాతనగర్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును భేటీ అయినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఐటి హబ్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలనీ కోరామని దీనిపై త్వరలో ఇందుకు సంబందించిన ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని, ఐతే వీటి ఏర్పాటుకు 60 ఎకరాల స్థలం అవసరం అవుతుందని, ఈ స్థలంకు సంబందించిన వివరాలు అందించాలని మంత్రి కోరారని తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకల ఆస్పత్రిగా మార్చాలని కోరుతూ రాష్ట్ర హెల్త్ సెక్రటరీకి లేక అందించి అందుకు సంబందించిన వివరాలు స్వయంగా వివరించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలకు సంబందించిన ప్రక్రియలు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. తన ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్, హెల్త్ సెక్రెటరీలకు అభినందనలు తెలిపారు.

# రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ?



**హైదరాబాద్, జులై 9 (నిఘా న్యూస్):** ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు విధి, విధానాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చైర్మన్ గా,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు. సభ్యులుగా కమిటీని ఖరారు చేసింది.ఈ కమిటీ ఈనెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో వరుసగా పర్యటించనుంది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది,ఈ పథకానికి సంబంధించి అన్ని జిల్లాల్లో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు వినాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది.ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల నుంచే రైతు భరోసా కు నిధులు చెల్లిస్తాం.అందుకే ప్రజా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని నిర్ణయించింది.పాత పది జిల్లాల్లో వర్క్ షాప్ ల ద్వారా ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలను మధించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేయనుంది.

## సామాజిక బాధ్యతతో జర్నలిస్టులు పని చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**శేరిలింగంపల్లి, జూలై 9 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డిని హెచ్ యూ జె ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో పని చేయాలన్నారు.అటు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గడచిన పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతుకులను ఇబ్బందులకు గురిచేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మీడియా అకాడమి చైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డి,మాజీ చైర్మెన్ దేవులపల్లి అమర్, నరేందర్ రెడ్డి, రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరహత్ అలీ, జాతీయ నాయకులు కల్లూరి సత్యనారాయణ, హైద్రాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు శిగ శంకర్, కార్యదర్శి షౌకత్, నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన పిడిఎస్ బియ్యం స్వాధీనం



**పెద్దపల్లి, జులై 9 (నిఘా న్యూస్):** సుల్తానాబాద్ మండలంలో ని ఐత రాజ్ పల్లి గ్రామంలో అక్రమంగా నిలువ చేసిన 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామన్నానీ పౌర సరపర శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. జిల్లా పౌరసరపర అధికారి ప్రేమ్ కుమార్ సుల్తానాబాద్ మండలంలో పలు గ్రామాలలో ఎన్ ఫోర్స్ మెంట్ సిబందుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సరఫరా శాఖఅధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఐత రాజ్ పల్లి గ్రామంలో యార్ల మల్లయ్య ఇంట్లో తరలిస్తుండడానికి సిద్ధంగా ఉన్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీలో పట్టుకోవడం జరిగింది అన్నారు. సదరు రేషన్ బియ్యాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే పాయింట్ కు తరలించామని అన్నారు. యార్ల మల్లయ్య పై ప్రజా పంపిణీ సంస్థ, నిమంత్రణ ఉత్తర్వులు 216 ప్రకారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో ఎన్. మెంట్.అధికారులు తదితరులు జిల్లా పౌరసరపర అధికారి వెంకట్ ఉన్నారు.

## బల్కంపేట కళ్యాణ మహోత్సవంలో వైద్య శిబిరాలు

### సీనియర్ వైద్యాధికారిణి డా.రేవతి




**హైదరాబాద్, జులై 9 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలోని బల్కంపేట అమ్మవారి దేవాలయంలో అమ్మవారి కళ్యాణ మహోత్సవం జరుగుతున్న శుభ సందర్భంగా భక్తులకు ఏలాంటి అనారోగ్య సమస్య ఏర్పడిన తక్షణమే వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని సీనియర్ వైద్యాధికారిణి డాక్టర్ రేవతి, డాక్టర్ స్వప్న వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దేవాలయ ముఖ ద్వారాల వద్ద నాలుగు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా భక్తులు అమ్మవారి దర్శనం అనంతరం తిరిగి ఇంటికి బయలుదేరు ద్వారాల మార్గాన రెండు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. మొత్తం ఆరు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. ఈ వైద్య శిబిరాలు ఉదయం నుండి రాత్రి 11 గంటల వరకు కొనసాగుతాయని అన్నారు. భక్తులు ఎలాంటి అస్వతతకు గురైన తక్షణమే ప్రాథమిక వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు.



## నాగావళి రివర్ ఫ్రంట్ సుందరీకరణకు ప్రణాళికలు

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, జూలై 9 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం నగరం మీదుగా ప్రవహిస్తున్న నాగావళి నది (రివర్ ఫ్రంట్) అభివృద్ధికి, సుందరీ కరణకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగావళి నదీ పరీవాహక ప్రాంతాన్ని పర్యాటకంగా వేగంగా అభివృద్ధి చేసేలా ప్రాజెక్టులను గుర్తించాలని అన్నారు. నిపుణుల కమిటీ,సలహా కమిటీల ఏర్పాటుపై నిర్దిష్ట ఉత్తర్వులతో రావాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శ్రీకాకుళం నగరంలో నాగావళి నది వెంబడి ఉన్న విహార ప్రదేశాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గూగుల్ మ్యాప్ సహాయంతో నది తీర ప్రాంత వాస్తవ పరిస్థితులను కొద్దిసేపు అధ్యయనం చేశారు.తొలి విడతలో కోడి రామ్మూర్తి స్టేడియం వెనుక నుంచి కొత్త బ్రిడ్జి వరకు నాగావళి నదికి ఒకవైపు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో ఆహ్లాదకరమైన ఘాట్లు, కనీసం 15-20 అడుగుల వెడల్పు గల నడక మార్గాన్ని అభివృద్ధి చేయాలని, సీటింగ్ బెంచీలు, గ్రీన్ కవర్ వంటి సౌకర్యాలు, విశాలమైన పార్కింగ్, అద్భుతమైన లైటింగ్ ఏర్పాటు చేసేలా ప్రాజెక్టుకు ప్రణాళికను రూపొందించాలని సూచించారు. నాలుగైదు కిలోమీటర్ల మేర తొలి విడత అభివృద్ధి పూర్తిచేసి మలి విడతలో పొన్నాడ బ్రిడ్జి నుంచి డే నైట్ వద్ద స్వర్గధామం వరకు పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కమిషనర్ ఓబులేసుతో పాటు నీటిపారుదల శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్, పబ్లిక్ హెల్త్ ఈఈ సుగుణాకర రావు, మున్సిపల్ ఇంజనీర్ గంగాధర్ రావు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## చెరువులను కాపాడాలని రోడ్డెక్కిన రైతులు

### ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మరిశర్ల



**శ్రీకాకుళం/ఎచ్చెర్ల, జూన్ 9 (నిఘా న్యూస్):** అధికార జులుంతో కొంతమంది కబ్జాదారులకు అండగా నిలుస్తూ అధికారులపై ఒత్తిడి తెస్తున్న నాయకులపై ఆది నాయకులకు త్వరలో పిర్యాదు చేస్తామని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు తెలిపారు.నాలుగు దశాబ్దాలు ముందు కనుమరుగైన చెరువులను పునరుద్ధరించడానికి ప్రతిఒక్కరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు చెరువుల పరిరక్షణకు శ్రీకారం చుట్టాలి లేదంటే దేశం ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బొంతల కోడూరు గ్రామంలోని చెరువు ఆయికట్టు రైతులు స్థానిక నాయకులు ప్రజలు ఏ విధంగా అయితే రోడ్డెక్కి శ్రీకాకుళం కలెక్టరేట్ ముందు నిరసన తెలియచేసారు. అదేవిధంగా ప్రతి గ్రామం నుండి చెరువుల ఆక్రమణలకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ నిరసన కార్యక్రమాలు చేపట్ట వలసిన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతైనా ఉందని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు తెలిపారు.

## పార్కు స్థలంలో ఇండ్ల నిర్మాణం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్



**పటాన్‌చెరు, జూలై 9 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీలోని పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఇండ్ల నిర్మాణాలను చేపట్టుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాల మురళీ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్న ముదిరాజ్ మాట్లాడుతూ కొందరు ప్రయివేట్ వ్యక్తులు పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఇతరులకు యథేచ్ఛగా విక్రయిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడం దారుణం అన్నారు. కబ్జాదారులపై వెంటనే చర్యలు తీసుకొని పార్కు స్థలాలను కాపాడాలని కోరారు.

## బియ్యపు రెడ్డి భూదందాపై విచారణ చేయండి



- శ్రీకాళహస్తి దేవాలయం అవినీతిపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి పూర్తి ఆధారాలను అందజేస్తాం
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**శ్రీకాళహస్తి, జూలై 9 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, అతని పీఏ గుణశేఖర్ చేసిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి అంటూ సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు శ్రీకాళహస్తిలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వ పరిపాలనను స్వాగతిస్తున్నామని తెలియజేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులైన బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, అతని పిఏ గుణశేఖర్ చేసిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి వారిని తగిన విధంగా శిక్షించాలని కోరారు.

అదేవిధంగా శ్రీకాళహస్తి దేవస్థానాన్ని ప్రక్షాళన చేయాలని, గత ప్రభుత్వంలో శ్రీకాళహస్తి దేవస్థానంలో జరిగిన అవకతవకలు అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని అదేవిధంగా శ్రీకాళహస్తి దేవస్థానంలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చేసిన అక్రమ భూతందాలపై తమ వద్ద పూర్తి సర్వే నంబర్లు మరిన్ని వివరాలు ఉన్నాయని, ఆ వివరాలను త్వరలోనే కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని కలిసి, ఆయనకు వివరాలు అందజేస్తామని దానిపై ఆయన సమగ్ర విచారణ చేపట్టకపోతే, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అక్రమంగా ఆక్రమించుకున్న భూములలో ప్రవేశించి, నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలకు తమ పార్టీ తరపున అందజేస్తామని ఆ స్థలాలను అందజేస్తామని తెలియజేశారు.

## పార్టీ మారలేదనే ఇండ్ల కూల్చి వేతలు

### మేయర్ పీఠం కోసం అమర్ సింగ్ పగటి కలలు

### బిఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్



**మేడిపల్లి, జూలై 9 (నిఘా న్యూస్):** పార్టీ మారలేదని మాపై కోపంతో పేదల ఇండ్లను కక్ష్య పూరితంగా కూల్చడం ఎంతవరకు సబబని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ప్రశ్నించారు. పీర్జాదిగూడ బీఆర్ఎస్పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు బండారి రవీందర్ ఆద్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్జాదిగూడ పాలకవర్గం ఏర్పడి దాదాపు నాలుగున్నర సంవత్సరాలు గడుస్తుందని ఏనాడు సీలింగ్ భూమి అనని కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లగానే అన్ని మారుతాయా అని ప్రశ్నించారు.ఆ స్థల భూస్వామి,ప్లాట్లు చేసి అమ్మింది ఇద్దరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని అమ్మిన వారే నేడు అది సీలింగ్ ల్యాండ్ అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే అనిపిస్తుందని అన్నారు. కార్పొరేటర్లమందరం కలిసిమెలిసి అందరి ఐక్యమత్యంతో పీర్జాదిగూడ నగరాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ తీర్చిదిద్దిన మనం అడ్డదారిన మేయర్ పీఠం కోసం పావులు కదపడం మీకు తగునా అని అన్నారు.మేయర్ కావాలని అమర్ సింగ్ పగటి కలలు కంటు డబ్బు ఉంటే ఎదైనా చేయవచ్చనే భావంతో ఉన్నాడని ఆయన కనీసం వాళ్ల డివిజన్ ప్రజలను గుర్తుపడుతారా అని ప్రశ్నించారు.ఎత్తు జిత్తులతో మేయర్ కావచ్చనే ఊహాగానాలలో ఉన్నాడని తెలిపారు. వ్యక్తిగత తగాదాలు ఉంటె వ్యక్తిగతంగానే గా చూసుకోవాలి కానీ ప్రజల ఆస్తుల జోలికి పోవడం సిగ్గుచేటని ఇది రాజకీయ వ్యభిచారంతో సమానమన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని,వాళ్లకు కూల్చడమే తప్ప నిర్మించడం తెలియదని వాపోయారు.ఇప్పటికైనా భవిష్యత్తులో అందరం కలిసిమెలిసి పార్టీలకు అతీతంగా పీర్జాదిగూడ నగర ప్రజలకు మెరుగైన పాలన అందించే విదంగా ఉందామని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య, హరిశంకర్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి, అనంత రెడ్డి,బచ్చ రాజు, కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ పార్టీ నగర ప్రదాన కార్యదర్శి రఘువర్దన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మనోరంజన్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సెప్టిక్ ట్యాంక్‌లో పడిన చిన్నారి

- చిన్నారి కుటుంబానికి పదివేల సాయం అందించిన ఎమ్మెల్యే
- చికిత్స ఖర్చులన్నీ ప్రభుత్వం భరిస్తుందని హామీ



**పెద్దపల్లి, జూలై 9 (నిఘా న్యూస్):** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని సెప్టిక్ ట్యాంక్ లో ప్రమాదవశాత్తు పడిపోయిన జాన్ వెస్లి (8) ని కరీంనగర్ లోని స్టార్ చెల్డరన్స్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్న ఆ చిన్నారిని ఆసుపత్రిలో పరామర్శించి కుటుంబానికి 10 వేలు అందించి, చికిత్స ఖర్చులన్నీ కూడా ప్రభుత్వమే భరిస్తుందని జాన్ వెస్లీ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఆసుపత్రిలో జరిగిన ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూసుకుంటామని ఆసుపత్రిలోని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అజాగ్రత్తగా వ్యవహరించిన ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించిన ఎమ్మెల్యే విజయరమణ రావు.

## కోరుట్లలో జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు



**కోరుట్ల, జులై 9 (నిఘా న్యూస్):** అఖిల భారత విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ జాతీయ విద్యార్థి దినోత్సవ సందర్భంగా కోరుట్ల లోని పాత మున్సిపల్ వద్ద ఏబీవీపీ జెండా ఎగుర వేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కోరుట్ల నగర కార్యదర్శి మడవేణి సునీల్ మాట్లాడుతూ కేవలం ఐదు మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ, ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేసారు. దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా,విపత్తులు సంబవించి నప్పుడు కూడా ముందుంటూ దేశ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని,జాతీయ జెండా కొసం దేశం కొసం ప్రాణ త్యాగాలు చేసిన రామన్న, గోపన్న,జితేందర్ రెడ్డి,మధుసూదన్ గౌడ్ లాంటి వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలనీ అన్నారు.అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటారు. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 76వ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం,జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ పవన్,సంజీవ్, మహదేవ్, వికాస్, మణిదీప్, మనీష్, పవన్, దక్షిణామూర్తి తిలక్, నితీష్ కుమార్, రాకేష్ పూర్వ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో ... కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల, జూలై 9 (నిఘా న్యూస్):** తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ ఈవో జె శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది ఆణివార ఆస్థానం బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనంద నిలయం మొదలుకొని బంగారు వాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు పైకప్పు పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారని చెప్పారు. కాగా, స్వామివారి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు గడ్డ కర్పూరం, గంధం పొడి కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూల విరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం ప్రారంభించారు. ఈ సందర్భంగా అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో జేఈఓ వీరబ్రహ్మం, సివి అండ్ ఎస్వో నరసింహ కిషోర్ ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో మట్టి మాఫియా దాడులు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు




**తూప్రాన్, జులై 9 (నిఘా న్యూస్):** అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్నారని నిలదీస్తే ఇనుపరాడ్లతో దాడి చేసిన సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బ్రాహ్మణపల్లికి చెందిన శివ రమేష్ (38) తన వ్యవసాయ పొలం కింది సీలింగ్ భూమిలో అక్రమంగా మట్టిని తవ్వుతుండగా పలుమార్లు మీరు మట్టిని ఎందుకు తీస్తున్నారని హెచ్చరించడంతో వినకుండా అదేపనిగా రాత్రుల్లో హిటాచి, జెసిబిల ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తు వేల వేలకు దండు కుంటున్నారు. ఈ అక్రమట్టి వ్యాపార వెనుక ఒక రాజకీయ నాయకుడు ఉన్నాడని ఫిర్యాదుదారుని తల్లి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పింది. ఈ విషయంపై గతంలో తూప్రాన్ తహసిల్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ ఇట్టి పిర్యాదు విషయంపై సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం మరోమారు అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనదారులను ఫిర్యాదు దారుడు అడగడంతో బ్రాహ్మణపల్లి పరిధి ప్రజా ప్రతినిధి ప్రోద్బలంతో మట్టి తవ్వుతున్న నెల్లూరు అనే వ్యక్తి అతని అనుచరులు ఐదుగురు వ్యక్తులు ఇనుప రాడ్లతో దాడికి దిగారు. శివ రమేష్ ఇతని భార్య కలసి పోలీస్ స్టేషన్ కు గాయాలతో వచ్చి ఫిర్యాదు చేయగా తక్షణమే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రధమ చికిత్స చేయించారు. వీరి పైన తక్షణమే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తూ వారి భార్య ఆవేదన వ్యక్తపరిచింది.

## నగరంలో అశ్లీలం చిందులు

- వారు ఫామ్ హౌస్ ల్లో మస్తుగా రేవ్ పార్టీలు
- మందు, విందు, యువతులతో ఆసభ్య నృత్యాలు
- తాజాగా మొయినాబాద్ ఫామ్ హౌస్ లో ముజ్రా పార్టీ
- భగ్నం చేసిన ఎస్ఓటీ పోలీసులు

**హైదరాబాద్, జూలై 9 (నిఘా న్యూస్):** ఖజిరా మొహబత్ వాలా... అకీహెూ మే ఐసాదాలా...చోలీ కే పీచే క్యా హై... మనక మసక చీకట్లో..... మల్లేతోట వెనుకాల, బావలునయ్యా.... మరదులు నయ్యా అంటూ తెలుగు, హిందీ సినిమాల్లోని రెచ్చకొట్టే పాటలతో యువతుల ఆసభ్య నృత్యాలతో హైదరాబాద్ మహానగరం, శివారు ప్రాంతాల్లో గుట్టునప్పుడు కాకుండా ముజ్రా, రేవ్ పార్టీలు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది ఈవెంట్ మేనేజర్ లు పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని చట్టవ్యతిరేకమైన ముజ్రా, రేవ్ పార్టీలను ఏర్పాటు చేస్తున్నారు. సదరు ఈవెంట్ మేనేజర్లు ఢిల్లీ, ముంబాయి, నాగ్ పూర్, పుణే, కోల్ కత్తా, విజయవాడలతో పాటు విదేశాల నుండి అందమైన యువతులను ఇక్కడికి తీసుకొస్తున్నారు. అక్కడి రెడ్ లైట్ ఏరియాలో ఉంటున్న యువతులను, బార్లలో డాన్స్ చేసే యువతులతో ఈవెంట్ మేనేజర్లు ఒప్పందం కుదుర్చుకుని ఇక్కడికి తీసుకుని వస్తున్నారు. అలాగే హిందీ, తెలుగు,తమిళ్ సినిమాల్లో కనిపించే కొంతమంది జూనియర్ ఆర్టిస్ట్ లను కూడా ముజ్రా,రేవ్ పార్టీలకు తీసుకుని వస్తున్నారు. ఒక్కొక్కరికి రోజుకి రూ.10 నుండి రూ. 50 వేల వరకు చెల్లిస్తున్నారు. విమానాల ద్వారా విదేశాల నుండి విదేశీ వనితలను ఇక్కడికి రప్పించి వారితో అనైతిక కార్యకలపాలు చేయిస్తున్నారు. నగర శివారులలోని మొయినాబాద్, చేవెళ్ల, గండిపేట్, చిలుకూరు,అజీజ్ నగర్, శంకర్ పల్లి, ఇస్నాపూర్, పటాన్చెరు, ఖానాపూర్, కొల్లూర్, షాబాద్, శంషాబాద్, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపూర్, ఇబ్రహీంపట్నం, షామీర్పేట్, ఘట్కేసర్, బీబీనగర్, భూదాన్ పోచంపల్లి, పోచారం, గాజుల రామారం, కీసర తదితర ప్రాంతాల్లోని ఫామ్ హౌస్ లలో ముజ్రా, రేవ్ పార్టీలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో పార్టీకి రూ. రూ.5 నుండి రూ. 10 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా పార్టీలకు వచ్చే అతిధులకు మందు విందు, అసభ్యనృత్యాలతో వారి దిల్ కుష్ చేస్తున్నారు. ఈ పార్టీల్లో మందు, విందుతో పాటు మాదకద్రవ్యాలను అనైతిక కార్యకలాపాలకు అవకాశం కల్పిస్తున్నారు. దీంతో యువకులు, వ్యాపారులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే అధికారులు ముజ్రా,రేవ్ పార్టీలకు ఆకర్షితులవుతున్నారు.

ఈ క్రమంలోనే సదర్ ఈవెంట్ మేనేజర్లు శుక్ర, శని, ఆది వారాల్లో వారంతపు వినోదాన్ని పంచేందుకు ఈ ముజ్రా,రేవ్ పార్టీలను ఏర్పాటు చేస్తూ రెండు చేతుల సంపాదిస్తున్నారు. మరి కొంతమంది ఈవెంట్ మేనేజర్లు హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న బడా హెూటళ్లు, గెస్ట్ హౌస్ లను అద్దెకు తీసుకొని అక్కడ సైతం గుట్టు చప్పుడు కాకుండా ముజ్రా,రేవ్ పార్టీలు ఏర్పాటు చేస్తూ లక్షలు దండుకుంటున్నారు.ఈ ముజ్రా,రేవ్ పార్టీలపై రాచకొండ,సైబరాబాద్ పోలీసులకు సమాచారం అందుతుండడంతో అడప దడప ఫామ్ హౌస్ లపై దాడులు చేస్తూ నిర్వాహకులను, యువతులను, పురుషులను అరెస్టు చేస్తున్నారు. అదేవిధంగా విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం



అర్ధరాత్రి రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ నజీబ్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సాగర్ రిట్రీట్ ఫామ్ హౌస్ పై సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు దాడి చేసి అక్కడ ఏర్పాటుచేసిన (సెమీ న్యూరిటీ డాన్స్)ముజ్రా పార్టీని భగ్నం చేశారు.

ఈ సందర్భంగా అర్ధనగ్నంగా అసభ్య నృత్యాలు చేస్తున్న నలుగురు మహిళలను, 6 మంది పురుషులను పోలీసులు అదుపులో తీసుకున్నారు.రేహా సిద్ధ చౌహాన్ అనే వ్యక్తి ఈ పార్టీని ఏర్పాటుచేసి టోలిచౌకి ప్రాంతానికి చెందిన ఐదుగురి స్నేహితులను ఫామ్ హౌస్ కు తీసుకొచ్చినట్టు పోలీసుల విచారణలో తేలింది. ముగ్గురు మహిళలు ఢిల్లీ ప్రాంతానికి చెందినవారని, వారు హైదరాబాద్‌లో స్థిరపడి డాన్సర్స్ గా వృత్తిని నిర్వహిస్తున్నట్లు తెలిసింది. మరో మహిళ హైదరాబాద్‌కు చెందిన సింగర్ అని తెలుస్తుంది. పట్టుబడిన పురుషులను రిమాండ్ కు తరలించి, నలుగురు మహిళలను రేస్క్యూ హెూమ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com